తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com

# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 322 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 7 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఖరారైన గ్రూప్స్ పరీక్షల తేదీలు

### పరీక్షల తేదీలను ప్రకటించిన టీఎస్పీఎస్సీ



తెలంగాణ బ్యూరో, మార్చి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్స్ పరీక్షల తేదీలు ఖరారు అయ్యాయి. ఈ మేరకు గ్రూప్ -1, గ్రూప్ -2 మరియు గ్రూప్ -3 పరీక్షా తేదీలను టీఎస్పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు అక్టోబర్ 21న గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షను అధికారులు నిర్వహించనున్నారు. ఆగస్ట్ 7, 8 తేదీల్లో గ్రూప్ -2 పరీక్షలు జరగనుండగా నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ -3 పరీక్షలు జరగనున్నాయని టీఎస్పీఎస్సీ వెల్లడించింది.


# మారుతున్న జాతీయ రాజకీయ సమీకరణాలు

బిజెపికి చేరువవుతున్న అనేకమంది నేతలు

పొత్తుల కోసం విపక్షాలతో రాజీపడుతున్న కాంగ్రెస్

రాహుల్ పోటీపై కానరాని స్పష్టత..

తెలంగాణలో పోటీకి నేతల యత్నాలు



న్యూఢిల్లీ, మార్చి 06 (తీన్మార్ న్యూస్): :లోక్‌సభ ఎన్నికల వేళ దేశంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతు న్నాయి.. ప్రధాన పార్టీలన్నీ దూకుడు పెంచాయి. వరుసగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకువెళ్తోంది.. రామమందిర ప్రారంభోత్సవం అనంతరం బీజేపీకి అంతటా అనుకూల పవనాలు వీస్తున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్, పలు పార్టీల నుంచి పలువురు కీలక నేతలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అనేకమంది కాంగ్రెస్ అగ్రనేతలు కూడా కాంగ్రెస్ నుంచి బీజేపీ లోకి వెళ్తారన్న ఊహగానాలు కూడా మొదలయ్యాయి. ఈ తరుణంలో ఇండియా కూటమి కూడా

మిగతా 2 లో



# ఆపరేషన్ 'ఈస్ట్' సక్సెస్

గ్రేటర్ వరంగల్ పై పట్టు సాధించిన కొండా దంపతులు

ఫలించిన కొండా దంపతుల వ్యూహం

కాంగ్రెస్ లో చేరిన 11 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, 4 మాజీ కార్పొరేటర్లు, 12 డివిజన్ల అధ్యక్షులు

గ్రేటర్ వరంగల్ పై మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతులు పూర్తిస్థాయి పట్టు సాధించారు. గత కొంతకాలంగా కొండా దంపతులు అమలు చేస్తున్న ఆపరేషన్ ఈస్ట్ వ్యూహానికి గాంధీ భవన్ చేరికలు మంచి ముగింపునిచ్చాయి.

హైదరాబాద్, మార్చి 06 (తీన్మార్ న్యూస్): బుధవారం గాంధీ భవన్ లో మంత్రి కొండా సురేఖ సమక్షంలో గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ కు చెందిన 11 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు (4) మాజీ కార్పొరేటర్లు, 12 డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 21 డివిజన్ కార్పొరేటర్ ఎం.డి. పుర్కాన్, 38వ

మిగతా 2 లో



## రియల్ టైం రైతు సమస్యల పరిష్కారానికే ఈ రైతునేస్తం

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### 110 రైతు వేదికల్లో ప్రారంభమైన రైతునేస్తం


హైదరాబాద్, మార్చి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. రైతులు సాంకేతికత అందిపుచ్చుకునేలా

మిగతా 2 లో

## తాగు నీటికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు

హైదరాబాద్ ట్రాఫిక్, తాగునీటిపై రివ్యూ సమావేశం

అధికారులకు కీలక ఆదేశాలు జారిచేసిన మంత్రి పొన్నం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వచ్చే వేసవి కాలం, వర్షా కాలాలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగర ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ముందుస్తు చర్యలు చేపట్టడానికి హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది.

హైదరాబాద్, మార్చి 06 (తీన్మార్ న్యూస్): సమీక్షా సమావేశంలో జీహెచ్ఎంసీ తో పాటు హైదరాబాద్ జిల్లాకి సంబంధించిన ఉ న్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వేసవి కాలంలో

మిగతా 2 లో




## ఈ నెల 11న ప్రారంభంకానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం

ప్రతి నియోజకవర్గానికి తొలి విడుతగా 3,500 ఇండ్లు

తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికి మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లు

హైదరాబాద్, మార్చి 06 (తీన్మార్ న్యూస్): గత సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని

మిగతా 2 లో

## రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర




అడ్డుకోవడంలో కాంగ్రెస్ విఫలం

రాజ్యాంగాన్ని కాపాడటం కోసమే బీఎస్పీ-బీఆర్ఎస్ పొత్తు

డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

2

## మేడారం మహా జాతర ఆదాయం 13 కోట్ల 25లక్షలు

గత జాతర కంటే ఈ జాతరలో 1 కోటి 79లక్షలు అధికం

హుండీల ఆదాయంలో 33 శాతం గిరిజన పూజారులకు వాటా



2 లో..



## ప్రతి గ్యారంటీ పథకాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాం

గృహజ్యోతి పథకంలో భాగంగా లబ్దిదారులకు జీరో బిల్ అందించిన మంత్రి సీతక్క

.. వివరాలు 2లో

## తెలంగాణలో పర్యటించనున్న కేంద్ర మంత్రి అమిత్ షా

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ఫోకస్



.. వివరాలు 2లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# యుద్ధాలను ఆపి మానవాళిని కాపాడండి

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి రెండు సంవత్సరాలు గడిచి మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. యుద్ధంలో అమెరికాను మొత్తంగా నిలవరించగల సామర్థ్యం ఉన్న రష్యా ఉక్రెయిన్ లాంటి దేశాన్ని జయించడంలో ఇంతకాలం పట్టడంపై ప్రపంచ దేశాలు విస్తుపోతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధ ప్రకటన చేసినప్పుడు ఉక్రెయిన్ కథ రెండు, మూడు రోజుల్లో ముగిసిపోతుంది, మహా అయితే వారం రోజులు పడుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఉక్రెయిన్ సైనికుల దేశభక్తి, శక్తిసామర్థ్యాలు, ప్రజల మద్దత్తు, జెలెన్‌స్కీ నాయకత్వ పటిమ ఇంత కాలం రష్యా లాంటి అతిపెద్ద దేశాన్ని నిలవరించడమే కాక రష్యా వెన్నులో వణుకు పుట్టించింది. నిజానికి జెలెనెస్కీ కోరిన మొత్తం ఆయుధాలు సకాలంలో నాటో కూటమి అందించగలిగితే రష్యాను పూర్తిగా యుద్ధం లో నిర్వీర్యం చేసి రష్యాకు చుక్కలు చూపించేది. కానీ ఉక్రెయిన్ ను నాటో కూటమిలో చేర్చుకుంటామని మాట ఇచ్చి ప్రలోభానికి అమెరికా గురిచేసింది. దానికి రష్యా ఆగ్రహించింది. ఉక్రెయిన్ తన దేశంలో అంతర్భాగం అంది. దానికి ఉక్రెయిన్ నేత తిరస్కరించాడు. దానితో రష్యా యుద్ధానికి దిగింది. అమెరికా ఉకెయిన్‌ను యుద్ధానికి ఎగదోసింది, అండగా ఉంటామని మాటఇచ్చింది. కానీ తీరా ఉక్రెయిన్ రష్యాతో యుద్ధానికి దిగాక ఉక్రెయిన్ బలం సరిపోలేదు. గత రెండేళ్ళుగా యుద్ధం కొనసాగింది. సకాలంలో అధునాతన ఆయుధాలు సరఫరా చేయడంలో అమెరికా, ఇతర నాటో కూటమి దేశాలు వెనుకంజ వేశాయి. అప్పటికే ఉక్రెయిన్ సైనికులు 31 వేల మంది యుద్ధ రంగంలో నేలకొరిగారు. అయినా, ఉక్రెయిన్ ధైర్యం కోల్పోలేదు. ఉక్రెయిన్ యుద్ధ సహాయం కోసం అమెరికా ఎంతో ప్రయిత్నించింది. కానీ, ఇంకా 60 బిలియన్ డాలర్ల ఆయుధ సహాయం అమెరికా చట్టసభలో ఆమోదం పొందకుండా నిలిచిపోవడంతో ఉక్రెయిన్ సైన్యం డీలాపడింది. ఈ యుద్ధానికి నాటో కూటమి సహకారం ఆపనంత వరకు యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది అని రష్యా ప్రకటించింది. అవసరమైతే అణుబాంబులు కురిపించడానికి సిద్ధమని, దానితో ప్రపంచ సంస్కృతీ, నాగరికత తుడిచిపెట్టుకు పోతుందని ఘాటుగానే పుతిన్ హెచ్చరిక చేశాడు. ఈ ప్రకటనతో నాటో కూటమి దేశాలు కలవరపడ్డాయి. ముఖ్యంగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ భయంతో కంపించిపోతున్నాయి. అయితే నాటో కూటమిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఉక్రెయిన్‌కు సైనిక సహకారం, ఆయుధ సహాయం పెంచుతాం అన్న ప్రకటన ఉక్రెయిన్‌కు ధైర్యాన్ని ఇచ్చింది. నాటో కూటమి కూడా పుతిన్ హెచ్చరికలను తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. కానీ ఈ సహాయం ఆలస్యం అవుతూ ఉండటంతో ఉక్రెయిన్ సైనిక సామర్థ్యం తగ్గిపోతూ ఉంది. రష్యా సైన్యం ముందుకు దూసుకు వస్తున్నాయి. అనేక కీలక ప్రాంతాలన్నింటినీ రష్యా తన ఆధీనంలోకి తెచ్చుకోవడంతో ఉక్రెయిన్ ప్రజలు భయంతో బిక్కచచ్చి బతుకుతున్నారు. ఈ క్రమం లో పుతిన్ చేసిన హెచ్చరికలు ప్రపంచ దేశాలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నా యి. దీనికి ప్రధాన కారణం ఇటీవల భారీ కంటైనర్లతో ఉత్తర కొరియా నుంచి అత్యాధునిక ఆయుధాలు రష్యాకు చేరుతున్నాయని దక్షిణ కొరియా ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల పుతిన్ రష్యా సైనిక ప్రముఖుల సమక్షంలో తొలి వార్షిక ప్రసంగం రెండు గంటలకుపైగా కొనసాగింది. తన ప్రసంగంలో నాటో కూటమి ప్రకటనలో అంశాలను లోతుగా చర్చించారు. పైగా ఈ నెలలోనే మూడు రోజులు పాటు జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును పరిరక్షించుకునేందుకు సైతం నిప్పులుకురిసే ఈ ప్రసంగాన్ని పుతిన్ చేసి ఉండవచ్చు. ఇప్పటికే రాజ్యాంగ సవరణలు ద్వారా సుదీర్ఘ కాలం ఆయన అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే 2036 వరకు అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం ఉంది. జోసెఫ్ స్టాలిన్ తర్వాత అత్యధిక కాలం పరిపాలించిన నేతల్లో పుతిన్ చేరాడు. ఇప్పటికే ఒకవైపు ఉక్రెయిన్ –రష్యా యుద్ధం, మరో వైపు ఇజ్రాయెల్ –గాజా (పాలస్తీనా) యుద్ధాలు ప్రపంచానికి తీరని నష్టాన్ని తెచ్చిపెడుతు న్నాయి. గాజాలో అమాయక ప్రజలు ఆకలికి, దాహానికి, మందులకి, కనీస అవసరాలకు అలమటించిపోతు న్నారు. యుఎన్ఓ అందించే ఆహారం కోసం గుమికూడిన ప్రజలపై ఇజ్రాయెల్ బాంబు దాడులను చేసింది. పిల్లలూ, మహిళలు, వృద్ధులు అనేక మంది చనిపోయారు. ఇంత మందిని చంపినా ఇజ్రాయెల్, రష్యాకు రక్తదాహం తీరడం లేదు. ఐక్యరాజ్యసమితి, భద్రతా సమితి చేష్టలుడిగి చూస్తున్నాయి. ప్రపంచ దేశాలు సైతం మానవత్వాన్ని మరచి కేవలం శాంతి ప్రవచన, ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. ఈ రోజుల్లో యుద్ధాలు కేవలం రెండు దేశాలకే పరిమితం కావు. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రపంచ యుద్ధానికి దారి తీస్తుంది. మొత్తం మానవాళి పై ఆ ప్రభావం పడుతుంది. అణుఆయుధాల కాలంలో గెలుపోటములు ఇరు ప్రాంతాలకే పరిమితం కావు. మొత్తం మానవాళిపై ఆ ప్రభావం పడుతుంది. ఇంతకాలం మానవుడు ప్రకృతితో పోరాడి సాధించిన ప్రగతి, నాగరికతా, సంస్కృతులు మొత్తం అణుబాంబులతో లిప్తకాలంలో తుడిచిపెట్టుకుపోతుంది.

# డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో చేతి వాటా

- డబుల్ బెడ్ రూమ్ రేటు 70వేలు
- అవకతవకలతో కనీస వసతులు శూన్యం
- లబ్ధిదారులతో ప్రతి పనికి ఒక రేటుతో దోపిడీ
- మదనాపురం బిఆర్ఎస్ నాయకులు పైసా వసూల్
- పేదోడి ఇండ్లు అంటే ముడుపులు ఇవ్వాల్సిందేనా
- కరెంట్ కలెక్షనుకు 3 వేలు అక్రమంగా వసూల్
- కనీస మౌలిక వసతులు శూన్యం - నీటి సమస్యలు తీర్చండి
- ఎమ్మెల్యే జిఎంఆర్ స్పందించి విచారణ చేపట్టించాలి
- అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై దర్జాగా దోపిడి
- స్థానిక పేదలకు ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం
- ఇండ్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వివరిస్తా
- సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల లబ్దిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లకు 70వేలు రూపాయలు అక్రమంగా వసూలు చేసి కనీస వసతులు ఏర్పాట్లు చెయ్యకపోవడం గత ప్రభుత్వ బిఆర్ఎస్ నాయకులు మర్చిపోయారని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆరోపణలు చేశారు. మదనాపురం మండల కేంద్రంలో ఆయన ఇండ్లను పరిశీలించి సమస్యలపై మాట్లాడుతూ కరెంట్ కనక్షన్లకు 3 వేలు, నీళ్లకు మరుగుదొడ్లకు, డ్రైనేజీ వ్యవస్థకు వివిధ రకాల కనీస వసతులకు ప్రతి పనికి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పేరుకు ఇచ్చినాము అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకులు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే పెద్ద మచ్చ తెచ్చినట్టు ఉందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన అధికారులు ప్రజలు నివసిస్తున్నారు. కానీ బాత్రూమ్ల ద్వారా వెళ్ళే నీళ్ల కనెక్షన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని విమర్శించారు. ఒక్కొక్కరి దగ్గర డెబ్బై ఐదు వేల రూపాయల చొప్పున మింగిన కనీస వసతులు సంగతి ఎందుకు పట్టలేదని ఏద్దేవా చేశారు. కరెంట్ కనక్షన్లకు 3వేలు రూపాయల చొప్పున తీసుకొని సామాన్య ప్రజలకు అన్యాయం ఎలా చేయబుద్ధి అయ్యిందని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో దేవరకద్ర ఆల గెలుపు వినికిటి తనం పట్ల స్థానిక నాయకుల వ్యతిరేక తీరే ప్రధాన కారణంగా ఉందన్నట్లు కనిపిస్తుందని గుర్తు చేశారు. అదికారులు ప్రజల ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక తహశీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓ చెన్నమ్మ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ ఏఈలకు వెల్లడించారు. అదేవిదంగా డబుల్ బెడ్రూమ్ల ఇండ్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో వివరిస్తామని సూచించారు. బంగారు తెలంగాణ పేరుతో పేదలను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆల,డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ అనేది ఎన్నికల స్టంట్ గా ఉపయోగిచి గోల్మాల్ స్థానికులకు కేటాయించలేదని ఆరోపణలు చేశారు. ఇండ్లు అర్హులైన పేదలకు ఇవ్వకుండా, అనర్హులకు ఇచ్చి అభాసుపాలు అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రద్దు చేసి, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, వనపర్తి కలెక్టర్ విచారణ జరిపించి అర్హులైన పేదలకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు చీర్ల ప్రసాద్, కోటకొండ చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మొగిలి, మాసన్న, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నందివనపర్తి లో ప్రారంభం కానున్న మహాశివరాత్రి ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం, మార్చి 06(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కొలువైన నందీశ్వరుని బ్రహ్మోత్సవాలకు నందీశ్వర మహాక్షేత్రం ముస్తాబవుతుంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో జోరుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఏడు అడుగుల మహానంది శివలింగం అమ్మవారి విగ్రహాలు ఎంతో ఆకర్షణీ యంగా అలంకరిస్తారు బ్రహ్మో త్సవాలకు ఆలయం ముస్తాబవు తుంది. మూడు రోజులపాటు జరిగే జాతరకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ అనువంశి ధర్మకర్త పల్లా జయేందర్ రావు తెలిపారు.



ఆసియా ఖండంలోని అతిపెద్ద నందిగా, అలాగే తెలంగాణ జిల్లాలలోని అతిపెద్ద కళత్మకైనా నంది విగ్రహం నందివనపర్తి లో కొలువు తీరడంతో మండలంలోని కాకుండా వివిధ ప్రాంతాల నుండే కాకుండా మిగతా జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించునునట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. జాతరను 8,9,10 తేదీలలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ నందీశ్వర ఆలయము నందు శివపార్వతి కళ్యాణ మహోత్సవము, అభిషేకాదులు, రథమహోత్సవము, బిల్వార్చన మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి అనుగ్రహమునకు పాత్రులుకాగలరు. ఈ క్షేత్రం అతి పురాతనమైనది శివలింగము, నందీశ్వరుడు, హనుమాన్, కుమార్ స్వామి, వినాయకుడు, మహాకాళి, నాగదేవతలు, ప్రభూతి విగ్రహ పరివేష్టితమై శ్రీశ్రీశ్రీనందీశ్వర మహా క్షేత్రంగా ప్రసిద్ధి గాంచినది. ఆలయంలో ఆకాల మృత్యుహరణము, సర్వవ్యాధి నివారణం, గ్రహబాధ నివారణ మరియు సంతానము లేని వారికి సంతానము కలుగునని ప్రతీతి.

### ఆలయ విశిష్టత చరిత్ర

శ్రీ నందీశ్వర మహా క్షేత్రం ఆలయంలో నందీశ్వరుడు ఎలా వెలిశాడు? తెలుసుకునే ప్రయత్నంలో పూర్వీకులు చెప్పిన వివరాలు.. ఓ గోవు పొలంలో మేతమేస్తుండడం గ్రహించి ఆగ్రహానికి గురైన రైతు కర్రతో బలంగా బాధడంతో ఆ గోవు కాలు విరిగి కుంటుతు కుంటుతు వచ్చి నందివనపర్తిలో నిలిచి లింగంగా మారిందని పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడ నిలిచిన నందిని ఈరోజు నందీశ్వర మహా క్షేత్రంగా పిలవబడుతుంది. గుడి దాదాపు క్రీస్తు శకం 11వ శతాబ్దం నాటి అక్కన్న మాదన్నల కాలం నాటిది గా గుర్తించారు. నందీశ్వరాలయమును కొన్ని దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న అప్పటి ఇబ్రహీంపట్నం తహశీల్దార్ క్రీస్తుశేషులు పల్లా నాగేంద్రరావు 1967 వ సంవత్సరంలో పునర్నిర్మానించి నందీశ్వర ఆలయాన్ని ప్రారంభించారు. నందీశ్వర ఆలయాన్ని రెండున్నర మాసాలలో నే అన్ని పనులు పూర్తిచేసి 26-2-1969 సంవత్సరంలో తొలి మహాశివ రాత్రి జరిపించారు. అప్పటి నుండి దాదాపు 55 సంవత్సరాలుగా ఆ మహానుభావుడు తదుపరి ఆయన వంశం వారే సొంత ఖర్చులతో మహా శివరాత్రి ఉత్సవాలు ఇతర కార్యక్రమాలు జరిపించుచున్నారు.

### నంది జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

నందీశ్వర ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా 08 శుక్రవారము ఉదయం6-00 గ?ల నుండి అఖండ దీపారాధన,కలశ స్థాపన, గణాధిపతి పూజ, మంటపారాధన, ధ్వజారోహణము, నిరంతర ఏకాదశ రుద్రాభిషేకములు రాత్రి 8-00 ఎగంఎఎల మొదలు మహాశివరాత్రి జాగారము కార్యక్రమము, రాత్రి 12-00 గంఎఎలకు లింగోద్భవము. 09తేదీ నాడు శనివారం అభిషేకాదులు,ప్రత్యేక పూజలు, అన్నదానము, సా? 6-00 గంఎఎలకు శ్రీవారి కళ్యాణ మహోత్సవము. 10తేదీ నాడు ఆదివారం ఉదయం6-00 గంఎఎలకు రథోత్సవము, అభిషేకాదులు,శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, అష్టదిక్పాలక బలి,ముగింపు పూజ, అన్నదానము వివిధ కార్యక్రమాలు అంగర వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.



### మూడు రోజులపాటు ఘనంగా జాతర

ఆలయ అనువంశి ధర్మకర్త పళ్ళ జయేందర్ రావు మాట్లాడుతూ నందివనపర్తి లోని నందీశ్వర మహా క్షేత్రంలో మూడు రోజులపాటు ఘనంగా జాతర నిర్వహిస్తామని, జాతరకు విచ్చేయుచున్న భక్తులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నందివనపర్తి జాతరకు మండల ప్రజలు చుట్టుపక్కల ప్రజలే కాకుండా తెలంగాణ జిల్లాలోని నలుమూలల నుంచి జాతరకు అధిక భక్తులు విచ్చేస్తారని అన్నారు. మా తండ్రి అయిన క్రీస్తు శేషులు పల్లా నాగేంద్రరావు 25 సంవత్సరాలు జాతర సాగించారు. స్వర్గీయులైన నాటినుండి 31సంవత్సరాల నుండి అనువంశి ధర్మకర్తగా సొంత ఖర్చుతో జాతర సాగిస్తున్నామని అన్నారు. జాతరకు విచ్చేయుచున్న భక్తులకు బస్సు సౌకర్యం కూడా కలదు. హైదరాబాద్ నుండి తాడిపర్తి వెళ్లే బస్సు జూబ్లీ బస్ స్టేషన్ నుంచి అలాగే ఇబ్రహీంపట్నం నుండి కందుకూరు వెళ్లే ఇబ్రహీంపట్నం బస్సు సౌకర్యం కలదు.



# రాజ్యాధికారం సాధించే దిశగానే ఈ పొత్తులు

**- బీఎస్పీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి ఎంసి.కేశవ్ రావు**



అలంపూర్, మార్చి 06(తీన్మార్ న్యూస్): రాజ్యాధికారం సాధించే దిశగానే బిఆర్ఎస్ తో పొత్తులు పెట్టుకున్నట్టు ఆ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి ఎంసి కేశవరావు అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని వారి నివాసం వద్ద పార్టీ నాయకుల తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సెక్యులర్ భావజాలం బలిగిన బిఆర్ఎస్ పార్టీతో బిఎస్పి పొత్తు పెట్టుకుందని, ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు బలపడితేనే అధికార పార్టీని ఎదుర్కొని ప్రశ్నించి ప్రజల పక్షాన నిలబడడానికి వీలవుతుందని తెలిపారు.

కొంత మంది రాజకీయ అవగాహన లేని వారు దీనిని వ్యతిరేకిస్తు న్నారని నాయకులు, కార్యకర్తలు వారి మాటలు పట్టించుకోవద్దని డాక్టర్.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ప్రజల సంక్షేమం కోసమే నిర్ణయం తీసుకుంటారని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంతోషం తెలుపుతున్నారని బిఆర్ఎస్ పార్టీలోని నాయకులు కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని పెద్ద ఎత్తున నాగర్ కర్నూల్ పార్లమెంటు నుంచి అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించుకోవాలని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. వారితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయకుమార్ మరియు బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దీవెన బహిరంగ సభకు



**- ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

ఆత్మకూర్, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో పాలమూరు జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా దీవెన బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆత్మకూరు మండలం నాయకులు, ఎండి రహమతుల్లా, రాయచూరు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జ్ తులసి రాజ్ యాదవ్, మొగిలి గంగాధర్, గంగాధర్, వెంకట నర్సింగ్, గాలి పంపు శీను, రఘు గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# శక్తి వందన్ ( మహిళా స్వయం సహాయక సంఘాల సంపర్కు అభియాన్) కార్యక్రమం

**- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశంలో మహిళ సంఘాలు**
**- కలిసి పాల్గొన్న వనపర్తి బిజెపి నాయకులు**





వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోనీ నారీ శక్తివందన్ అనే కార్యక్రమం ద్వారా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోల్ కతా నుండి మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న నరేంద్ర మోడీ లైవ్ టెలికాస్ట్ వీక్షిస్తున్న వనపర్తి పేట గడ్డ పాత బజార్ మహిళల సోదరీమణులు మరియు బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మోదీ మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రుణం మరియు వాటికి అందిస్తున్న రాయితీ గురించి మహిళా సంఘాలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, గ్రామ మహిళలు, మహిళా మోర్చా నాయకులు, గ్రామస్తులు, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

**- హాజరైన మంత్రి కోమటిరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



రాజపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గంలో ఇటీవల వడగళ్ల వానలు ఎక్కువ ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి పంట నష్టపరిహారంను ఇన్సూరెన్స్ డబ్బులు తీసుకున్న బ్యాంకర్ల ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రాజాపేట రైతు వేదిక లో రైతు నేస్తం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడారు. గతంలో వడగండ్ల వల్ల పదివేల ఎకరాల పంట నష్టం జరిగిందని మంత్రి చెప్పారు. వారందరికీ పరిహారమందేలా చూడాలన్నారు. కేవలం ఆలేరు, భువనగిరి నియోజకవర్గ ప్రాంతంలో వడగండ్ల వానలు అధికంగా ఉంటాయని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. రాజాపేట రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాల అవగాహనపై అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ అవసరమైన సహాయాన్ని అధికారులు చేపట్టాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రైతు వేదికల లక్ష్యాలను నెరవేర్చే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతులు నాటు వేసి సమయం నుండి కోత కోసి పంటను విక్రయించే వరకు అధికారులు



రైతు వేదికలలో అవసరమైన సమావేశాలు వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని, సంబంధిత అనుబంధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అండగా ఉండాలన్నారు. వరి పంట కాకుండా ఇతర పంటలకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో సరైన వర్షాలు లేని కారణంగా వచ్చే వేసవికాలంలో తాగు, సాగునీటి ఎద్దడి రానుందని, అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి కోసం బోర్లు వేయొద్దని ఉత్తర్వ విషయంలో తగు నిర్ణయాలు తీసుకొని అవసరమైతే కొత్త బోర్లను వేయాలన్నారు. జియాలజీ డిపార్ట్మెంట్ అధికారుల సలహాలు సూచనలతో ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదికలు రైతుల ప్రయోజనం కోసం కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సెక్టర్ పరిధిలోని రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, తుర్కపల్లి, మోటకొండూరు మండలాల వ్యవసాయ అధికారులు ఏఈవోలు పాల్గొన్నారు. ఏడిఏ పద్మావతి, పశువైద్యాధికారి చంద్రారెడ్డి, ఏవో మాధవి, యాదగిరిగుట్ట ఏవో రాజేష్, మోట కొండూరు సుజాత తుర్కపల్లి దుర్గేశ్వరి, రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, ఏఈఓ లు ప్రిణీత, వినీత, అంజయ్య, భవ్యత, తహసీల్దార్ దామోదర్, రైతులు నాయకులు ఠాగూర్ శైలేందర్ సింగ్, నమిల మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, సిల్వేరు బాలరాజుగౌడ్, నమిల కేదారి, ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని సత్కరించారు.

# వెల్లంకి లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**- సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి**
**- రామన్నపేట బ్రాంచ్ మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్**



రామన్నపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ పేర్కొన్నారు. రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన



అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఏటిఎం మరియు యుపిఐ సేవలు కూడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆన్లైన్ సేవలపై అప్రమత్తంగా ఉండి, అవగాహన పెంచుకోవాలని తెలిపారు. తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నట్లు, బంగారం పై 9.90%, ఇతర వాటి పై 10.50 శాతానికి, మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని తెలిపారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ తాళ్ళపెల్లి సత్తిరెడ్డి, బ్యాంకు సూపర్వైజర్ సాంబయ్య, ఎస్లైచ్జి, విఈఓ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా నందీశ్వరుని ఊరేగింపు





రామన్నపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామం లో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో నూతన గా ఏర్పాటు చేసినటువంటి నంది విగ్రహాన్ని బేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, శశిధర్ దీక్షితులు ఆధ్వర్యంలో నిర్నెంల గ్రామం నుండి నిధాన్ పల్లి గ్రామం మీదుగా మల్లన్న గుట్టపైకి ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నంది తీసుకెళుతున్న వాహనానికి నీళ్ల బిందెలతో స్వాగతం పలుకుతూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం గుట్టపై రామన్నపేట తహశీల్దార్ లాల్ బహుదూర్ దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి నందీశ్వరునికి జాలాది వాసం చేశారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగు బిల్లులు వేతనాలకై 11న కలెక్టరేట్ ధర్నా

**- సిఐటియు పిలుపు**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): పెండింగు బిల్లులు, వేతనాలకై మార్చి 11న జరుగు కలెక్టరేట్ ధర్నా కు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ లు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ పట్టణంలో వివిధ పాఠశాలలను సందర్శించి మార్చి 11 సోమవారం కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు గత ఐదు నెలల నుంచి బిల్లులు, 9 నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు సుమారు 7 నెలల వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక పస్తులు ఉండి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలను అందిస్తున్నారని దీనివలనే పాఠశాలలో డ్రాపుఅవుట్స్ తగ్గాయని, మరియు హాజరు శాతం పెరుగుతుందని అనేక నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. కానీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సరైన సమయాలలో బిల్లులు ఇవ్వడం లేదని వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను, వేతనాలను చెల్లించి అంగన్వాడీ కేంద్రాల మాదిరిగా ప్రభుత్వమే గుడ్లను సరఫరా చేయాలని, వంటకు సరిపడా గ్యాస్ ను ప్రభుత్వమే పూర్తిగా సబ్సిడీపై ఇవ్వాలని, కాటన్ దుస్తులను డ్రెస్ కోడ్ గా ఇవ్వాలని, ప్రొసీడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులను, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం రాగిజావా, అల్పాహారం తయారు చేస్తున్న కార్మికులకు అదనంగా వంట పాత్రలు, పారితోషకాలు ఇవ్వాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం అమలు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీని 25 రూపాయలకు పెంచాలని, కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించి అమలు చేయాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలపై జరిగే ఈ ధర్నాకు పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, కర్నే రమణమ్మ ,దండ పుష్పలత, వేముల ఇందిర, భాషపాక గోపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



టేక్మాల్, మార్చి 06(తీన్మార్ న్యూస్): కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ స్వప్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ అన్నారు . బుధవారం మెదక్ జిల్లా, టేక్మాల్ రైతువేదికలో 32 కళ్యాణ లక్ష్మి 4 షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూసుఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలలో ఇప్పటికే నాలుగు హామీలు అమలు కాగా ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల హామీ నెరవెరనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, ఎంపీడీవో రియాజుద్దీన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు నిమ్మ వాణి, కోఆప్షన్ సభ్యుడు ఎంపీటీసీలు నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, నాయకులు పాపయ్య, సాగర్, కిషోర్, నరసింహారెడ్డి, సక్కు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కానున్న బీర్ల ఐలయ్య

**- మంత్రి వెంకట్ రెడ్డి మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు**



రాజాపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): వచ్చేసారి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కనుందని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మొదటిసారిగా రాజపేటకు విచ్చేసి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని మాట్లాడిన అనంతరం పలువురు మంత్రికి శాలువా పూలమాలతో సత్కరించిన సమయంలో మంత్రి కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సన్మానం వద్దని ప్రభుత్వ విప్ గా కొనసాగుతున్న బీర్ల ఐలయ్య వచ్చేసారి మంత్రి కానున్నాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దీంతో అక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అభిమానులు చప్పట్లు కొట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సిల్వర్ బాలరాజు గౌడ్, నమిల కేదారి, రాజపేట అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, చంద్రారెడ్డి, గౌరభక్కులు, నాగిర్తి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను అందరూ పరిరక్షించాలి నేటి బాలలే రేపటి పౌరులు

**- జిల్లా కలెక్టర్ శశాంక**




ఇబ్రహీంపట్నం, మార్చి 06(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బాలల రక్షణకై అన్ని శాఖల సమన్వయం అవసరమని అన్నారు.జిల్లాలో 18 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు ఉంటారని, వారిలో బాలకార్మికులు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, మిస్సింగ్ వంటి సమస్యలతో బాధపడే పిల్లలకు రక్షణ కల్పించడం కోసం అందరూ సహకరించాలని సూచించారు. ప్రతి గ్రామం, మండలం, జిల్లా స్థాయి కమీటి నిరంతరం పని చేయాలని సూచించారు. చట్టాలపై గ్రామాల్లో



అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. బడీడు పిల్లలందరూ బడికి వెళ్లేలా చూడాలన్నారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ, దత్తత, పిల్లల లైంగిక నేరాలు, మత్తు పదార్థాల నియంత్రణ తదితర అంశాలపై కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ యొక్క సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, పిడి డిఆర్డీఏ శ్రీలత, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లూరులో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

రాజాపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, చల్లూరు గ్రామంలోని అతి పురాతన అత్యంత మహిమగల శ్రీ శ్రీ శ్రీ శివ శంకర పార్వతీ దేవాలయంలో బుధవారం స్వస్తి వాచనంతో శివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఉదయం స్వస్తివాచనం, విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ మాతృక, యోగిని, వాస్తు క్షేత్రపాలక బ్రహ్మాది దేవత స్థాపనలు. సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వంచ వీరారెడ్డి, ఘనపురం శ్రీకాంత్, బింగి కరుణాకర్, పోకల వెంకటేశ్వర్లు, గుమ్ముల ప్రభాకర్, కడవెరుగు వెంకటేశం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరికొన్ని విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలు ప్రత్యేక అలంకరణలు పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు.



# టీజీ మహేష్ చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం పాలెం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులకు టీజీ మహేష్ ముదిరాజ్ చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యం లో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ మార్గాలలో తోచిన విధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్య మరియు భవిష్యత్ పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, లోకారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు మరియు యువకులు దాసరి సాయి, చీర్ల నర్సింహ, మోహన్, చారి, అయ్యపురెడ్డి, మైబు, కురుమూర్తి రవి, చందు, కురుమూర్తి, కురుమూర్తి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా ఉంటా

- పార్టీలు మారే నాయకులకు ఆమడ దూరంలో వుండండి
- మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వేణు యాదవ్
- నిఖార్సైన నాయకులకు బిఆర్ఎస్ పార్టీలో అరుదైనా గౌరవం
- బిఆర్ఎస్ పార్టులో క్యాడర్ పై ప్రతేక దృష్టి
- బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు
- కార్యకర్తలు ప్రత్యేక సమావేశం నిర్వహించాలి
- ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ క్యాడర్ పెంపుకు కృషి చేయాలి
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సాన్నహాక సమావేశం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా రైతు బంద్ అధ్యక్షుడు పి.జగదీశ్వర్ రెడ్డి పెద్దమందడి మండలం మాజీ ఎంపీపీ మాన్యపు రెడ్డి, పెద్దమందడి మండలం జడ్పీటీసీ కె రఘుపతి రెడ్డి సారధ్యంలో ప్రాముఖ్యత వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరైనారు. కార్యకర్తలను ఉద్దేశించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటామని త్వరలో నూతన కమిటీలను ఏర్పాటుచేసి కొత్త సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారు సూచించారు. మధ్యలో వచ్చిన వారు మధ్యలో పోగా కాడి మోసిన కార్యకర్తలే పార్టీకి మిగిలారని పోయిన వారి గురించి ఆలోచించకుండా పార్టీ కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాల్సిన పూర్తి బాధ్యత ఉందని వారు కార్యకర్తలకు సూచించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి నడుం బిగించి పనిచేయాల్సిన బాధ్యత కార్యపకర్తలపై ఉందని వారు తెలిపారు. మంచి పలకరింపుతో ప్రజలకు పార్టీ అభివృద్ధి గురించి వివరించ బాధ్యత కార్యకర్తలపై ఎంతైనా ఉందని వారు గుర్తు చేశారు. బుడుగుల నాయకులను నమ్మి కార్యకర్తలు మోసపోవద్దు. ఎక్కడివారిని అక్కడే ఉంచడానికి మేము ఎంతో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వారు తెలిపారు.

# సీసీ రోడ్లతో మారుతున్న గ్రామాల రూపు రేఖలు

- కాంగ్రెస్ హయంలోనే గ్రామాల అభివృద్ధి
- సీసీ రోడ్డు భూమి పూజ
- ఆజ్జకొల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): సీసీ రోడ్లతో మారుతున్న గ్రామాల రూపు రేఖలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మహర్దశ వచ్చిందని ఆజ్జకొల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని ఆజ్జకొల్లు గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్ )సహకారంతోనే ఆజ్జకొల్లు గ్రామంలో అభివృద్ధి పనులకు ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ కృషితో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం వల్ల అంతర్గత రహదారులు బాగుపడుతున్నాయని, ఒకప్పుడు వర్షం పడితే రోడ్లు బురదగా మారి నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నదని కోరారు. గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు రెడ్డి, సాయిబాబా, తోకల రవి, తిరుపతి రెడ్డి, జూరాల రాములు, మహేందర్ నాయుడు, దేవేందర్, రాజు, రాములు, అంజి, సిపిఎం పార్టీ నాయకులు, చెన్నయ్య, వెంకటేష్, వెంకట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీని సందర్శించిన ఎంపీ ఓ శ్రీరామ్ రెడ్డి

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల పరిధిలోని చిలుకటోని పల్లి నర్సరీని ఎంపీవో శ్రీరామ్ రెడ్డి సందర్శించారు. ఒక్కొక్క నర్సరీలో దాదాపు పదివేల మొక్కలకు పైగా పెంచాలని ఎన్ఆర్ఈజీఎస్ టిఏ లకు వారు సూచించారు. చిలకటోనిపల్లి గ్రామ నర్సరీలో బోరు లేకపోవడంతో వాటర్ ట్యాంకర్ ద్వారా%ఽ%పక్క రైతుల మోటార్ల ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. నర్సరీకి అందుబాటులో మంచినీటి సౌకర్యం కలిగేలా బోరు వేసే ప్రయత్నం చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు. మొక్కలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఇచ్చిన మొక్కలను పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ఎన్ఆర్ఈజీఎస్ టిఏ లకు వారు సూచించారు.



# ప్రజా దీవెన సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): 1వ వార్డు రాయిగడ్డ కాంగ్రెస్ నాయకులు పాలమూరు జిల్లా కేంద్రంలో ఎం వి ఎస్ కళాశాల నేడు పాలమూరులో కాంగ్రెస్ ప్రజా దీవెన న్యాయ యాత్ర ముగింపు సభకు ప్రజా దీవెన సభకు ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి పట్టణం నుండి భారీ వాహనాలు పలుదేరాయి సభలో వరాలు జల్లు ప్రకటించనున్న సీఎం రేవంత్

పాలమూరు జిల్లాలో నేడు సాయంత్రం కాంగ్రెస్ పార్టీ పాలమూరు ప్రజాదీవెన సభ కి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్న తొలిసభ కావడంతో పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనుంది. మైదానంలో నిర్వహిస్తున్న ప్రజా దీవెన భారీ బహిరంగ సభకు జయప్రదం చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు బ్రహ్మాచారి, నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు, కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు మండ్ల దేవన్న నాయుడు, వంశమాని మోహన్, ఆర్టి కిరణ్, మోహన్ రాజ్, సుగుర్ భాస్కర్, కోట బాలు, బీసుపల్లి, చుక్క చింటూ, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శాసనమండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్

- మాజీ వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల బరిలో బిఅర్ఎస్ పోటీ చేయనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. రెండు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో ఖచ్చితంగా బిఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలసికట్టుగా కృషిచేద్దామని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. తమ అభ్యర్థిని రెండు రోజుల్లో ఖరారు చేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా బిఅర్ఎస్ పార్టీనే గెలుస్తుందని నిరంజన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం కలసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

# యాదాద్రి లో వార్షిక బ్రహ్మోత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదేశాలు జారీ

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు- 2024 ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ మంచి నీటి సరఫరా పెంచాలని, ప్రత్యేకంగా 17, 18, 19వ తేదీలలో ఎక్కువ సంఖ్యలో నీటి సరఫరా మరింత మెరుగుపరచాలని, భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పుణ్యక్షేత్రంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల నుండి అదనపు సిబ్బందిని నియమించుకొని పారిశుద్ధ్య చర్యలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల రోజులలో బస్సుల సంఖ్య పెంచాలని, అన్ని మండల కేంద్రాల నుండి బస్సులు నడపాలని, సమయపాలన పాటించాలని, ముఖ్యంగా స్వామివారి కళ్యాణం జరిగే 18 వ తేదీ రాత్రి 8:45 గంటలకు కళ్యాణం పూర్తయిన తర్వాత తిరిగి వెళ్లేందుకు అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేసుకోవాలని, ఉప్పల్, చెంగిచెర్ల డిపోల సహకారంతో అదనపు బస్సులను ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజరును ఆదేశించారు. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా యాదగిరిగుట్ట పట్టణంలో, గుట్ట పైన అగ్నిమాపక ఫైర్ సర్వీసులతో సిబ్బంది సదాసిద్ధంగా ఉండాలని తెలిపారు. 104, 108 అంబులెన్స్ సర్వీసులను అందుబాటులో ఉంచాలని, గుట్ట పైన కింద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులను సిద్ధం చేసుకోవాలని, 24x7 వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని, హృద్యోగ నిపుణులు, వారి బ్లడ్ గ్రూపుకు సరిపడు బ్లడ్ బాటిల్స్ అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ప్రముఖుల రాక సందర్భంగా ప్రోటోకాల్ ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అధిక సంఖ్యలో భక్తులు వివిధ వాహనముల ద్వారా వస్తున్నందున, అన్ని వాహనములను గుట్ట పైకి అనుమతించకుండా, బస్సుల సదుపాయం సద్వినియోగం చేసుకోవాలని, గుట్ట ఘాట్ రోడ్ మీద షాప్ లకు అనుమతి ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని భువనగిరి ఆర్డీవోకు సూచించారు. ఆర్.అండ్.బి. అధికారులు రోడ్ల పైన ఉన్న గుంతలను పూడ్చాలని, అవసరమైన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారు. గుట్టపైకి అనుమతించే ఆటోల సామర్థ్యాన్ని మించి భక్తులను ఆటోలలో ఎక్కించుకోకుండా ఆటోలు నడిపేవారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా రవాణా అధికారికి సూచించారు. బ్రహ్మోత్సవములు జరుగే రోజులలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధముగా చూడాలని, ఒకవేళ ఏదైనా అంతరాయము ఏర్పడినచో మొబైల్ ట్రాన్స్ ఫార్మర్స్ మరియు జెనరేటర్ అందుబాటులో ఉంచుకోవలసిందిగా విద్యుత్ శాఖకు సూచించారు. ప్రముఖుల పర్యటనలు ఉంటున్నందున కొన్ని కాటేజ్ లను ముందే రిజర్వు ఉంచుకోవాలని, అలాగే భక్తుల దర్శనాలకు సంబంధించి వివిధ స్థాయిలలో, చోట్లలో వాలంటీర్లను అధికంగా నియమించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో భక్తులకు సూచనలు, జాగ్రత్తలు చెప్పాలని ఆలయ కానీ నిర్వహణ అధికారికి సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భముగా యాదగిరిగుట్ట, పరిసర గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, అధికారులు, విఐపి లు భారీ ఎత్తున హాజరయ్యే అవకాశము ఉన్నందున భారీ భద్రత చర్యలు, పార్కింగ్ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని డిప్యూటీ పోలీస్ కమీషనర్ ను కోరారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో బందోబస్తు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ప్రముఖుల సెక్యూరిటీ తదితర ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్త చర్యలు పోలీసు శాఖ తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ అమరేందర్, యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వాటర్ గ్రిడ్ ఇంజనీర్ అరుణ రాథోడ్, రోడ్లు భవనాలు, రవాణా, ట్రాఫిక్, పోలీసు అధికారులు, సూపరింటెండెంట్ కే.పార్థసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# గురుకుల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీ చేపట్టాలని నిరసన




దేవరకద్ర ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): సోషల్ వెల్ఫేర్ గురుకులాల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా, కొత్తకోట సోషల్ వెల్ఫేర్ గురుకుల ఉపాధ్యాయులు బుధవారం రోజు స్వల్ప విరామ సమయంలో ప్లకార్డ్స్ తో నిరసన ప్రదర్శన తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాలతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో పాటు నియామకం జరిగిన బిసి వెల్ఫేర్ ఉపాధ్యాయులకు రెండుసార్లు ప్రమోషన్స్ ఇచ్చిన సోషల్ వెల్ఫేర్ గురుకుల లో ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వకపోవడం వివక్ష చూపడమేనని ఇప్పటికైనా అధికారులు స్పందించి సత్వరమే పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి ప్రభ, రాజేశ్వరి, స్రవంతి, విశ్వరూప, లక్ష్మి, రెహానా, పర్వీన, మాలతి, అరుణ, శ్రీదేవి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## అభయాస్తం సాయం ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం



**- అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 06(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో 11వ వార్డు రామ్ నగర్ కాలనీకి చెందిన రాములు యాదవ్ మరణించగా వార్డు కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా రూ.5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ గవనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్స్ జయసుధ, మధు గౌడ్, బ్రహ్మం, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సూరి అందరు కలిసి మరణించిన రాములు యాదవ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## నరేష్ ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



రాజాపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం, కాల్వపల్లి గ్రామంలో ఇటీవల రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇంజన్ నరేష్ పై జరిగిన దాడి వల్ల చేయి విరగగా బుధవారం రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. రాజాపేట లో రైతు వేదిక భవనంలో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తిరిగి వెళుతున్న సమయంలో కాల్వపల్లి వద్ద ఇంజ నరేష్ ఇంటి ముందు వాహనాల్ని ఆపిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. గొడవ వివరాలను ఇంజ నరేష్ మంత్రికి తెలియజేశారు.

## సోమప్ప దేవాలయం చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ



నేరేడుచర్ల, మార్చి 06(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం లో ప్రముఖ కాకతీయ కాలంలో నిర్మించిన సోమప్ప దేవాలయం చైర్మన్ గా చిత్తనూరి సత్యనారాయణ ను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ ఉతర్వులిచ్చారు. కమిటీ వైస్ చైర్మన్ గా లొడంగి లక్ష్మయ్య, సభ్యులుగా మలోతు బాలమని, పగిడి మర్రి సోములు లు నియమించారు. చిత్తనూరు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు మంత్రి ఆదేశాల మేరకు ఈ పదవికి సహకరించిన మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి చైర్మన్ ప్రకాష్, వైస్ చైర్మన్ సరిత, కట్ల రామారావు కృతజ్ఞతలు ధన్యవాదాలు మరియు మండల గ్రామ నాయకులకు కాంగ్రెస్ నాయకులు నాపై విశ్వాసంతో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు సోమప్ప దేవాలయాన్ని భక్తులకి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు మరియు పార్కింగ్ ఏర్పాట్లు



**- మల్లన్న గుట్ట పై పనులు పరిశీలించిన పోలీసు యంత్రాంగం**

రామన్నపేట, మార్చి 06(తీన్మార్ న్యూస్): మండలంలోని నిదానపల్లి గ్రామంలో మల్లన్న గుట్టపై వెలసి ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి (చిన్న శ్రీశైలం) మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పార్కింగ్ మరియు బందోబస్తు విషయాలపై గ్రామ పెద్దలు మరియు చీఫ్ ఫెస్టివల్ స్పెషల్ ఆఫీసర్ ఏ. నాగిరెడ్డి తో కలసి రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య, పనులు, ఏర్పాట్లను పరిశీలించారు.

# త్వరలో రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభిస్తాం

**- అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు**

**- వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి**

**- రేవంత్ రెడ్డి ప్రకటన**

భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 06(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు రాష్ట్రంలోని (110) రైతు వేదికలలో రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి ఆలేరు మండల కేంద్రం నుండి రాష్ట్ర రోడ్లు




భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఎప్పుడు ఏ పంటలు వేయాలి, ఏ ఎరువులు వేయాలి, భూమి యొక్క సాంద్రత, పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని, రైతుల సమస్యలకు సలహాలు, పండించే పంట అమ్ముకునే విధానం, ప్రతి సంవత్సరం పంట వేసే నాటి



నుండి కోసే వరకు రైతుకు లాభసాటి ధర రావాలని, 26 రకాల పంటలు పండే అవకాశం తెలంగాణలో ఉందని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడి వచ్చే విధంగా, తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు పొందేగా వ్యవసాయ అధికారులు రైతులకు అండగా ఉండాలని సూచించారు. పంటల బీమా ఉంటే రైతుకు ఏ ఇబ్బంది వచ్చినా, కరువు వచ్చినా పంటల ఖర్చు వెనక్కి వచ్చే విధంగా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని అన్నారు.

కార్యక్రమంలో ఆలేరు మండల కేంద్రం నుండి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతుల ఉపయోగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, వ్యవసాయ అధికారులు రైతులకు దిగుబడి, లాభాలు



వచ్చే పంటల సాగుపై అవగాహన కలిగించాలని సూచించారు. పంటల బీమా సంబంధించి రైతులకు సకాలంలో బీమా వర్తించేలా క్షేత్ర స్థాయిలో అధికారులు కృషి చేయాలని, ఇది రైతుల సమస్యలు పరిష్కరించే వినూత్న కార్యక్రమమని అభివర్ణిస్తూ రైతు నేస్తంలో




భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి, రైతుల ముందుకే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తీసుకురానున్నదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, వ్యవసాయ అధికారులతో




మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు సాంకేతిక పద్ధతులను వాడుకోవడానికి, అలాగే రైతుకు సాంకేతిక పద్ధతులు చేరవేయడానికి ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభించిందని,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ అవకాశం కల్పించడం జరిగిందని, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సలహాలు, సూచనల కోసం సంప్రదించవచ్చని, కొత్త కొత్త వంగడాలు, పద్ధతులు తెలియజేయడానికి రైతులు ఈ అవకాశాలను వాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజా, జిల్లా వ్యవసాయ అనురాధ, తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఏరువాక శాస్త్రజ్ఞులు అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ నిర్వాహకులు రమణారెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక సాగరమాత జాతర

**- 7,8,9తేదీలలో మూడు రోజుల పాటు కొనసాగనున్న సాగరమాత జాతర**

**- రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశం నలువైపులా నుండి లక్షల్లో భక్తుల రాక**

**- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు**

నాగార్జున సాగర్: సాగర్ లోని కృష్ణా నది తీరాన వెలసిన మేరీ మాత ఆలయ ఉత్సవాలకు ఏర్పాటు పూర్తయ్యాయి .ఈ ఆలయం సర్వమతాల సర్వ మతాల సంగమంగా, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగా వెలుగొందుతున్న సాగర్ మాతా మహోత్సవాలను గురువారం నుండి మూడు రోజుల పాటు జరనున్నాయి.నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ లో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర్ మాత దేవాలయానికి రాష్ట్రంలో ప్రత్యేకస్థానం ఉంది. కోరికలు తీర్చే తల్లిగా సాగర్ మాతను భక్తులు కొలుస్తారు. సాగర్ ఒడ్డున వెలిసిన మేరీమాతను సాగర్ మాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందు - ముస్లిం మతాల వారి నీరాజనాలు సైతం అందుకుంటుంది.

దేశములోనే భారతీయ సంప్రదాయ రీతులతో నిర్మించిన తొలి క్రైస్తవమందిరంగా దీన్ని చెబుతారు. ధూప, దీప, నైవేద్యాలు, కొబ్బరికాయలు కొట్టడం, అగర్ బత్తీలు వెలిగించడం, హారతి తలనీలాలు సమర్పించటం వంటి మొక్కులు చెల్లించుకొనే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందు పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయమిది. భారతీయ సంప్రదాయలకు అనుగుణంగా మందిర నిర్మాణం, గోపురం పై విగ్రహ సంపద రూపదిద్దికున్నాయి. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో విచారణ గురువుగా పనిచేసిన మొదటి సైమన్ స్వామి ఈ దేవాలయం నిర్మాణానికి నడుంకట్టగా గుంటూరు క్రైస్తవ పీఠాధిపతి బాలసౌరి అన్ని విధాల సహకరించారు .1976 ఫిబ్రవరి 10 వ తేదిన మందిర నిర్మాణానికి శంకుస్థాపన జరుగగా, ఆ తరువాత సంభవించిన వరదలు, కరువు కాటకాల వల్ల మందిర నిర్మాణం ఆగింది. తరువాత సైమన్ స్వామి రెంటచింతల అడవి సంపద నుంచి ధన సహాయం పొంది సాగరమాత ఆలయం నిర్మాణం పూర్తి చేసారు. ఏటా పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సాగరమాత పుణ్యక్షేత్రంలో విచారణ గురువుగా ఉన్న కే.సుందరరాజు, గుంటూరు



క్రైస్థవ పీఠాధిపతి బిషప్ గాలిబాలి సహకారంతో పాత మందిరానికి కుడివైపున చర్చినిర్మాణం చేపట్టారు. నూతన చర్చి నిర్మాణానికి 1994 మార్చి 31వ తేదిన శంకుస్థాపన జరుగగా, 1996 మార్చి 9 వ తేదిన బిషప్ గాలిబాలి చేతుల మీదగా ప్రారంభం అయింది. పాత మందిరం హిందు సంప్రదాయరీతిలో అలరారుచుండగా అందుకు భిన్నంగా నూతన చర్చినిర్మాణం పూర్తిగా క్రైస్తవ పద్ధతిలో జరిగింది.సాగరమాత మహోత్సవం కు ఆలయం ముస్తాబైంది. సాగర మాత ఉత్సవాల నేపథ్యంలో మార్చి 7 నుండి 9 వరకు సాగర్ మాత పుణ్యక్షేత్రంలో దివ్య సత్రఫ్ సాధన నిత్య ఆరాధనలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ప్రారంభం రోజు ఏడవ తేదీన ఉదయం 5.30 గం.నిమిషాలకు సాగరమాత విచారణ గురువు గురు శ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ చే దివ్య బలి పూజ కార్యక్రమం, 6.30గంటలకు గురు శ్రీ తంబి అన్నెంచే పూజలు, మధ్యాహ్నం ఒంటిగంటకు మహా అన్నదానం, అనంతరం వాక్య పరిచర్య, స్వస్థత ప్రార్థనలు,సాయంత్రం ఐదున్నర గంటలకు గురు శ్రీ అల్లం చిన సైరెడ్డిచే పూజా కార్యక్రమాలు, రాత్రి 7 గంటల 30 నిమిలకు కొవ్వొత్తులతో తిరు ప్రదక్షణ, రాత్రి 8 గంటలకు సాగర మాత కళాకారుల బృందం చే సంసోడు డేలీలు నాటకం నిర్వహించబడుతుంది.ఈ సాగర్ మాతా మహోత్సవాలకు సుమారు 2 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా.దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశారు.రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయం మొత్తం అందంగా ముస్తాబయింది.

## హైకోర్టు తీర్పు హర్షనీయం

**- సాయిబాబాను తక్షణమే విడుదల చేయాలి : సీపీఐ(ఎం)**

హైదరాబాద్: దేశ ద్రోహ చట్టం కింద ఎంతో కాలంగా జైల్లో మగ్గుతున్న ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాతోపాటు, మరో ఐదుగురిని బాంబే హైకోర్టు నిర్దోషులుగా ప్రకటించడం పట్ల సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. గతంలోనే బాంబే హైకోర్టు సాయిబాబాను నిర్దోషిగా తేల్చినా, మహారాష్ట్ర పోలీసులు సుప్రీంకోర్టుకు వెళ్లారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఈ కేసును మరోసారి విచారించాలంటూ బాంబే హైకోర్టుకు సూచించిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సాయిబాబాతోపాటు మరో ఐదుగురిని నిర్దోషులుగా పేర్కొందని వివరించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడే బాంబే హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తక్షణమే వారిని విడుదల చేయాలని కోరారు.

## నిజాం కళాశాల విద్యార్థుల ఆందోళన



**- నాణ్యత లేని భోజనం పెడుతున్నారంటూ ఆవేదన**

**- హాస్టల్ ఎదుట రోడ్డుపై బైటాయింపు**

హిమాయత్‌నగర్: నాణ్యత లేని భోజనం పెడుతున్నారంటూ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల హాస్టల్ విద్యార్థులు మంగళవారం ఆందోళనకు దిగారు. హాస్టల్ ఎదుట రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేశారు. దాంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కాగా, విద్యార్థులకు పోలీసులు నచ్చ జెప్పారు. అయినప్పటికీ వినకపోవడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు వురు విద్యార్థులు మాట్లాడుతూ.. కొన్ని నెలలుగా నిజాం కళాశాల హాస్టల్ లో తమకు నాణ్యత లేని అన్నం, కూరలు పెడుతు న్నారని తెలిపారు. తాము అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికా రులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

## కాజీపేటలో అగ్నిప్రమాదం

వరంగల్ : కాజీపేట రైల్వే జంక్షన్‌లోని రైల్వే గూడ్స్ యార్డులో మంగళవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రైల్వే ఫ్లాట్‌ఫారంకు అతి సమీపంలో రైల్వే గూడ్స్ యార్డులోని రైలు పట్టాలపై నిరూపయోగంగా (ఖండం బోగీలు) ఉన్న పాత రైలు బోగీల్లో లేచిన మంటలు కలకలం రేకెత్తించాయి. ఈ ఘటనలో పాత రైలు బోగీలు అగ్నికి ఆహుతై ఒక బోగీ పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు అప్రమత్తమై ఆగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొని రావడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రైల్వే అధికారులు, ప్రయాణీకులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేట రైల్వే జంక్షన్‌లోని రైల్వే ఫ్లాట్‌ఫారంకు అతి సమీపంలోని రైల్వే గూడ్స్ యార్డులోని ఆర్ 6 నంబర్ రైలు పట్టాలపై నిరూపయోగంగా ఉన్న 8 ప్రయాణీకుల (ఖండం బోగీలు) బోగీలను రైల్వే అధికారులు ఈనెల 3వ తేదీ రాత్రి ఉంచారు. కాగా, మంగళవారం ఉదయం రైల్వే గూడ్స్ యార్డు నుంచి విపరీతమైన పొగలు వస్తూ, ఒక్కసారిగా మంటలు ఉవ్వెత్తున లేచాయి. యార్డులో మంటలు ఎగిసి పడుతుండటంతో సంబంధిత రైల్వే అధికారులు అప్రమతమై అగ్నిమాపక దళం సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక ఫైరింజన్ సిబ్బంది ఫైర్ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో అగ్నికి ఆహుతి అవుతున్న రైలు బోగీలను వేర్వేరుగా విడదీసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రైల్వే గూడ్స్‌యార్డులో నిలిపి ఉన్న (ఖండం) రైలు జనరల్ బోగీలో గుర్తు తెలియని వ్యక్తులు సిగరేట్ తాగి పడవేయడంతో ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చునని రైల్వే అధికారులు భావిస్తున్నట్టు తెలిపారు. కాగా, ఫ్లాట్‌ఫారంకు అతి సమీపంలో నుంచి మంటలు ఎగిసి పడుతుండటంతో భాగ్యనగర్, కృష్ణా ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్ల కోసం వేచి చూస్తున్న ప్రయాణీకులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. ఈ అగ్ని ప్రమాదంపై రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో విచారణ చేపట్టుతున్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఘటనతో సుమారు రూ.50 లక్షల రైల్వేకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు అధికారులు అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ యార్డులోనే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఖండం కోచ్‌లకు, పాత ఫిట్రెన్‌లో అగ్గి పెట్టారని, అదేవిధంగా 2016లో ఈ యార్డులో గుర్తు తెలియని వ్యక్తులు తాగి పడేసిన సిగరేట్‌తో రెండు నిరూపయోగంగా ఉన్న బోగీలు దగ్ధమైనమైనట్టు గుర్తుచేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించిన ఎంపీ

ఉట్నూర్, : ఉట్నూర్ పట్టణంలోని కుమ్రం భీం(కేబీ) ప్రాంగణంలో గురుకులాల ఇంటర్ సొసైటీ లీగ్ రాష్ట్రస్థాయి పోటీలను ఖానాపూర్, బోథ్ లు వెడ్మ బొజ్జు, జాదవ్ అనిల్‌కుమార్‌తో కలిసి ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించడంతోపాటు విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆణిముత్యాలను వెలికి తీసేందుకే రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గ్రామస్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ఫిబ్రవరిలో సంసద్ ఖేల్ నిర్వహించనున్నామన్నారు. ఖానాపూర్ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. కేజీబీవీ, గురుకులాలను అప్‌గ్రేడ్ చేయాలని గురుకులాల డైరెక్టర్‌ను కోరారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. జాదవ్ అనిల్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలోని జాతర్ల గ్రామంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడాపాఠశాలలో కూడా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలని కోరారు. అనంతరం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్,




ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మాజీ ఎంపీ నగేశ్, నాయకురాలు కుమ్ర ఈశ్వరీబాయి పాల్గొన్నారు.

## భారత్‌లో నానాటికీ కుంటుపడుతున్నవిద్యారంగం

### 14 ఏండ్లు పైబడినా ఎల్‌కేజీ స్థాయి చదువులే!

ప్రపంచానికి ఎంతో మంది మేధావులను అందించిన భారత్‌లో విద్యారంగం నానాటికీ కుంటుపడుతున్నదా? ఈ ప్రశ్నకు అవుననే సమాధానమే వినిపిస్తున్నది. దేశంలోని 14-18 ఏండ్ల యువతలో 86.8% మంది బడుల్లో చేరినప్పటికీ వారిలో 25 శాతం మంది తమ ప్రాంతీయ భాషల్లో కనీసం రెండో తరగతి పాఠ్యపుస్తకాలను కూడా అనర్గళంగా చదవలేకపోతున్నట్టు విద్యారంగ వార్షిక స్థితిగతుల నివేదిక(ఏఎస్ఈఆర్-అసర్) వెల్లడించింది. దేశీయంగా 26 రాష్ట్రాల్లోని 28 జిల్లాల్లో ప్రథమ్ ఫౌండేషన్ సంస్థ ఈ సర్వేను నిర్వహించింది. మూడు అంకెలను ఒక అంకెతో భాగించలేని వారు 50 శాతానికి పైగా ఉన్నారు. కేవలం 43.3 శాతం విద్యార్థులు 3, 4 తరగతుల్లో వాడే ఈ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేవలం 57.3 శాతం విద్యార్థులు మాత్రమే ఇంగ్లిష్ పదాలను చదవగలుగుతున్నారని నివేదిక పేర్కొన్నది. 2022లో 14 ఏండ్ల వయస్కుల్లో 3.9% మంది, 18 ఏండ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో 32.6% మంది అసలు విద్యాసంస్థల్లోనే చేరలేదని నివేదిక తేల్చింది. 11, 12 తరగతుల విద్యార్థుల్లో 55.7% మంది ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ స్ట్రీమ్‌ను ఎంచుకున్నట్టు తెలిపింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) స్ట్రీమ్‌ను ఎంచుకునేందుకు యువతులు ఆసక్తి చూపడం లేదని, 2022లో కేవలం 28.1% మంది యువతులు, 36.3% మంది యువకులు 'స్టెమ్' స్ట్రీమ్‌లో చేరారని పేర్కొన్నది. 5.6% యువత మాత్రమే వృత్తి



శిక్షణ లేదా సంబంధిత కోర్సుల్లో చేరినట్టు స్పష్టం చేసింది. కొవిడ్ సంక్షోభ సమయంలో చాలా కుటుంబాలు జీవనోపాధిని కోల్పోవడం వల్ల ఎంతో మంది పాత విద్యార్థులు బడుల నుంచి తప్పుకున్నారన్న వాదన నిరాధారమైనదని పేర్కొన్నది. 2022లో పాఠశాలల్లో చేరిన 6-14 ఏండ్ల పిల్లల శాతం గతంలో కంటే మెరుగుపడినట్టు వెల్లడించింది. 2010 సంవత్సరంలో 96.6, 2014లో 96.7, 2018లో 97.2 శాతంగా ఉన్న ఈ రేటు 2022లో 98.4 శాతానికి పెరిగినట్టు అసర్ వివరించింది. 17-18 ఏండ్ల మధ్య వయస్కుల్లో 23.9 శాతం విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారు. సర్వేలో భాగంగా రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో విద్యార్థుల అభిప్రాయాలు సేకరించారు. పోలీస్, టీచర్, ఇంజినీర్, డాక్టర్%ూ% భవిష్యత్తులో ఏమవుతామంటే అత్యధిక మంది నోటి నుంచే వచ్చే ఉద్యోగాల పేర్లు ఇవే. పోలీసు అవ్వాలని ఉన్నదని 4% మంది అమ్మాయిలు, 9.8% మంది అబ్బాయిలు ఆకాంక్ష వెలిబుచ్చారు. టీచర్ అవుతామన్న వారిలో అత్యధికంగా 15.5 శాతం అమ్మాయిలుంటే, 8.9 శాతం అబ్బాయిలున్నారు. ఇక డాక్టర్ 14.2 శాతం అమ్మాయిలుంటే, 4.4 శాతం అబ్బాయిలున్నారు.

## ప్లాస్టిక్ నిషేధం.. ఉత్తర్వులకే పరిమితం



వరంగల్ : వరంగల్ నగరంలో ప్లాస్టిక్ నిషేధం అమలు ఉత్తర్వులకే పరిమితం అయింది. ఎక్కడ చూసినా అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ప్రజలు కూడా విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. నిషేధాన్ని ఇటు వ్యాపారులు.. అటు వినియోగదారులు బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్ర పర్యావరణ శాఖ కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ నగరంలోనూ అమలుకు అధికారులు చిత్తశుద్ధి చూపడం లేదు. కాజీపేట, హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో కొందరు హోల్‌సేల్ వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను హైదరాబాద్, విజయవాడ నుంచి పెద్ద ఎత్తున తెప్పించి విక్రయిస్తున్నారు. వరంగల్ పాత బీటుబజారు, బట్టల బజారు, పిన్నావారివీధి, కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, వరంగల్ స్టేషన్‌రోడ్, అండర్‌బ్రిడ్జి, హనుమకొండ ప్రాంతంలో కొత్తూరు జెండా, టైలర్ స్ట్రీట్, కుమార్‌పల్లి మార్కెటు, సుబేదారి, అదాలత్, కాజీపేట ప్రధాన కూడలిలోని దుకాణాల్లో బహిరంగంగానే ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, ఇతర వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయి. ఇతర నగరాల నుంచి ప్రతిరోజూ 20-25 టన్నుల ప్లాస్టిక్ వస్తువులు వరంగల్‌కు వస్తున్నట్లు అంచనా. దేశంలో సూరత్, వరంగల్ నగరాలను ప్లాస్టిక్ రహితంగా చేసేందుకు గత రెండేళ్ల క్రితం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు) తయారు చేసేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రైవేటు సంస్థ రంగంలోకి దిగింది. రెండు, మూడు నెలల పాటు వరంగల్ నగరంలోనే మకాం వేసి ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ చర్యలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నగరంలోని 66 డివిజన్లలో రోజుకు 280-300 టన్నుల చెత్త వెలువడుతుంటే.. అందులో ప్లాస్టిక్ వ్యర్థాలు 40-60 టన్నులు ఉంటున్నట్లు గుర్తించారు. అందులో ఎక్కువ శాతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, పిల్లల తినుబండారాల ప్యాకెట్లు ఉంటున్నాయి. దీంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రీ సైక్లింగ్ (పునర్వినియోగం) కోసం రూ.2 కోట్లతో యంత్రాలు కొనుగోలు చేయాలని ప్రతిపాదించారు. నగరంలో ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగంపై నిరంతరం దాడులు నిర్వహించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రజారోగ్య విభాగం నుంచి 10 మందితో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. మొదట్లో తనిఖీలు చేసి దుకాణాలు, హోటళ్లు, బేకరీలు, కిరాణం, ఇతర చిన్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. రెండు లారీల ప్లాస్టిక్‌ను ఓ సిమెంటు పరిశ్రమకు తరలించేశారు. గతేడాది నుంచి ప్రత్యేక బృందం నిస్తేజంగా మారింది. కొందరు వ్యాపారుల నుంచి ప్రజారోగ్య విభాగం క్షేత్రస్థాయి ఉద్యోగులకు నెలవారీ మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పది మంది ఒప్పంద ఉద్యోగులు పని చేయకుండానే జీతం పొందుతున్నట్లు తెలిసింది.

## ఓరుగల్లులో ఐటీ విస్తరణకు అడుగులు




వరంగల్: హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతి పెద్ద నగరం.. రవాణా, వాణిజ్య పరంగా అన్ని అనుకూలతలున్న ప్రాంతం.. ఐటీ రంగం విస్తరణకు బోలెడు అవకాశాలున్న వేదిక ఓరుగల్లు.. ఇక్కడ ఐటీ సేవల్ని విస్తరించాలని బుధవారం రేవంత్‌రెడ్డి.. విప్రో కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీని కోరారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక' సదస్సులో భాగంగా వీరు సమావేశమయ్యారు. ద్వితీయ శ్రేణి నగరాల్లో విప్రో సేవలు విస్తరించాలని.. ఇందుకు వరంగల్ నగరాన్ని పరిశీలించాలని రేవంత్‌రెడ్డి కోరడం శుభ పరిణామం. రాజధాని హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఓరుగల్లులో ఐటీ రంగ విస్తరణకు అడుగులు పడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో హనుమకొండలోని మడికొండలో ఐటీ పార్కు నిర్మాణం జరిగింది. మూడు నాలుగు కంపెనీలు ముందుకొచ్చి భవనాలు నిర్మించి తమ సేవలను ప్రారంభించాయి. ఐటీ పార్కు ఏర్పాటుచేసిన మడికొండ ప్రాంతంలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించకపోవడంతో ఆశించిన స్థాయిలో బహుళ జాతి కంపెనీలు రాలేదు. ఈ క్రమంలో ఇప్పటి ప్రభుత్వం ఐటీ రంగం విస్తరణకు ఓరుగల్లు వేదికగా అడుగులు వేయడం వల్ల భవిష్యత్తులో ఈ నగరం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఐటీ సేవల్లో బహుళజాతి సంస్థ అయిన విప్రో సుమారు 167 దేశాల్లో తమ సేవలు అందిస్తోంది. హైదరాబాద్‌తోపాటు, బెంగళూరు, ముంబయి, మైసూరు, పుణె, తిరువనంతపురం తదితర నగరాల్లో ఇప్పటికే తమ కార్యాలయాలు ఏర్పాటుచేసి భారీ పెట్టుబడులు పెట్టి వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించి సేవలు అందిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానం మేరకు ముందుకొచ్చి ఓరుగల్లులో కార్యాలయం ఏర్పాటుచేస్తే కనీసం వెయ్యి మంది నిపుణులకు కొలువులు దక్కే అవకాశం ఉంది. నగర శివారులోని మడికొండలో టెక్‌మహీంద్రాతోపాటు, సైయెంట్ తదితర సాఫ్ట్‌వేర్ కంపెనీల ఏర్పాటుకు గత సర్కారు స్థలం ఇచ్చింది. అక్కడే మరిన్ని కంపెనీలను తీసుకురావాలని యోచించినా సమీపంలో డంపింగ్ యార్డు ఉండడంతోపాటు, ఐటీ ఉద్యోగులకు అనుకూలమైన వాతావరణం లేదు. ఈ క్రమంలో అక్కడ డంపింగ్ యార్డును తొలగించి ఐటీ కంపెనీల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో వసతులు కల్పించడమో లేదా నగర శివారుల్లో కనీసం 50 నుంచి వంద ఎకరాల భూసేకరణ చేపట్టి ఐటీ పరిశ్రమకు కేటాయించడమో చేయాలి. గత ప్రభుత్వం హనుమకొండ నగరం నడిబొడ్డునే భారీ ఐటీ టవర్‌ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అంతలోనే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రతిపాదన అటకెక్కింది. ఈ క్రమంలో విప్రో రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానాన్ని మన్నించి కాకతీయుల రాజధానిలో కాలు మోపితే నగరంలో ఒక బహుళజాతి సంస్థ వచ్చినట్టు ఉంటుంది. తద్వారా మరిన్ని పెద్ద కంపెనీలు భవిష్యత్తులో వస్తాయి.

## ప్రభుత్వ దవాఖానలో విభేదాలు

విద్యానగర్, : జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గత నెల 12న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దవాఖాన అభివృద్ధి కమిటీ (హెచ్‌డీసీ) చైర్ పర్సన్‌గా ఉన్న ఆమె పలు విషయాలపై విచారణ జరపాలని కోరారు. 2022 జనవరి నుంచి హెచ్‌డీసీ సమావేశం నిర్వహించడం లేదని, హెచ్‌డీసీ నుంచి ఆమోదం పొందాల్సిన ఫైల్స్ తనకు రావడం లేదని, దవాఖానకు ప్రభుత్వం నుంచి వస్తున్న, హెచ్‌డీసీ నుంచి కొనుగోలు చేస్తున్న మందుల వివరాలు తనకు తెలుపడం లేదని, ప్రజాప్రతినిధులు ఫోన్ చేస్తే అధికారులు స్పందించడం లేదని, తదితర విషయాలపై విచారణ చేపట్టాలని ఆమె కోరారు. ఈ మేరకు కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా వైద్యాధికారి లలితాదేవిని విచారణ అధికారిగా నియమించి విచారణ చేయించారు. జడ్పీ చైర్‌పర్సన్ ఫిర్యాదుతోపాటు ఉన్నతాధికారులకు అందిన మరిన్ని ఫిర్యాదులపై విచారణాధికారి విచారణ చేసినట్టు తెలుస్తున్నది. దీంతో పలువురు వైద్యులు, సిబ్బంది పరస్పర ఆరోపణలు చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారణ జరిపినట్టు సమాచారం. దీంతో సంబంధిత సిబ్బంది అక్రమాలు బహిర్గతం కాగా, పూర్తి స్థాయి నివేదికను కలెక్టర్‌కు విచారణాధికారి సమర్పించినట్లు తెలుస్తున్నది. పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న దవాఖాన వర్గాలు.. కలెక్టర్ చర్యలపై కూడా రకరకాలుగా చర్చిస్తున్నారు. అసలు కలెక్టర్‌కు చర్యలు తీసుకునే అధికారమే లేదని, నిబంధనల ప్రకారం ఆ అధికారం సంబంధిత కమిషనర్‌కు మాత్రమే ఉంటుందని ఓ వర్గం తమ వాదనను తెరపైకి తెచ్చినట్టు తెలుస్తున్నది. తమకు ఏమి కాదన్న ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో కృష్ణప్రసాద్‌పై కమిషనర్ చర్యలు తీసుకుంటే. అదే స్థాయి హోదా ఉన్న మరో వైద్యురాలిపై మాత్రం ఇక్కడే ఎలా చర్యలు తీసుకుంటారని




చర్చిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో ఇప్పుడు కలెక్టర్ తీసుకున్న చర్యలు సైతం దవాఖాన వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మున్ముందు ఇంకా ఎటువంటి పరిణామాలు తలెత్తుతాయో తేలనుండగా, రోగులకు సేవలందించాల్సిన దవాఖాన వైద్యులు, సిబ్బంది వర్గాలుగా విడిపోయి.. దవాఖానను రచ్చకెక్కించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యవస్థను చక్కదిద్దేందుకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నివేదిక ఆధారంగా కలెక్టర్ ఇప్పటికే పలువురు సిబ్బందిపై వేటు వేశారు. ఆ మేరకు కొంత మందిని డిప్యూటేషన్‌పై పంపగా, మరికొంత మందికి షోకాజ్ నోటీసులు, ఇంకొందరికి మెమోలు ఇచ్చారు. డీసీహెచ్‌ఎస్ కృష్ణప్రసాద్‌పై చర్యల కోసం వైద్య విధాన పరిషత్ కమిషనరేట్‌కు నివేదించారు. ఆ మేరకు డీసీహెచ్‌ఎస్‌గా కరీంనగర్‌లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఆయనకు తిరిగి పెద్దపల్లిలో పోస్టింగ్ ఇస్తూ కమిషనరేట్ నుంచి ఆదేశాలు ఇచ్చారు. మిగతా వారిలో ఆర్‌ఎంవో జ్యోతికి మెమో ఇస్తూ జమ్మికుంటకు వర్క్ ఆర్డర్ ఇచ్చారు.

## జిల్లాలో పెరుగుతున్న క్షయ కేసులు

పాలకుర్తి : క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' పథకంలో క్షయ బాధితులను గుర్తించేందుకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇంటింటి సర్వే చేపట్టింది. క్షయ కేసులు పెరిగినట్లు ఈ సర్వేలో గుర్తించారు. గత రెండేళ్లుగా వైద్య సిబ్బంది గ్రామాల్లో వాహనాల్లో తిరుగుతూ గ్రామస్థులకు క్షయ, మధుమేహం, హెచ్‌ఐవీ, రక్తపోటు తదితర నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, సాంకేతిక బృందం సభ్యులు కలిసి ఈ పరీక్షలు చేస్తున్నారు. బాధితులకు ఆర్థిక సాయం : కేంద్ర ప్రభుత్వం క్షయ బాధితులకు ప్రతినెలా రూ.500 చొప్పున అందజేస్తోంది. వైద్య పరీక్షల్లో వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగితేనే ఈ సాయం అందజేస్తున్నారు. రోగులు పౌష్టికాహారం తీసుకునేందుకు ఈ సొమ్మును వినియోగించుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో సుమారు 627 మంది బాధితులకు నెలనెలా నగదు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 11 ఎండీఆర్ కేసులు ఉన్నాయన్నారు. వాహనంలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మూడు నెలలకోసారి ప్రత్యేక గ్రామాలను గుర్తించి క్షయ నిర్ధారణ పరీక్షలు



చేస్తున్నారు. ప్రత్యేక వాహనంలో అమర్చిన అత్యాధునిక యంత్రంలో అనుమానితులకు తెమడ పరీక్షలు చేస్తున్నారు. కేవలం రెండు గంటల్లోనే పరీక్షల ఫలితాలు వస్తాయి. గతంలో క్షయ పరీక్షలు చేయించుకోవాలంటే జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది.

జిల్లాలో క్షయ రోగులను గుర్తించి మెరుగైన చికిత్స అందిస్తున్నాం. ఇటీవల నిర్వహించిన సర్వేలో సుమారు 822 మంది బాధితులను గుర్తించాం. వారందరికీ సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నా. గ్రామాల్లో తిరుగుతూ ప్రత్యేక వాహనంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా ఉచితంగా మందులతో పాటు రూ.500 అందజేస్తున్నాం. బాధి తులు ప్రణాళికాబద్ధంగా చికిత్స తీసుకుంటే కచ్చితంగా వ్యాధిని నయం చేయవచ్చు.

## సమీకృత పాలన సక్సెస్!

ఖమ్మం: ఒకేచోట పలు శాఖలతో కూడిన సమీకృత పాలన జిల్లాలో విజయవంతమైంది. నూతన కలెక్టరేట్ ద్వారా సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చే ప్రజలకు దూరాభారం తగ్గడమే కాక అధికారుల సమీక్షలకు సమయం కలిసొస్తోంది. గత ఏడాది జనవరి 18న జిల్లా కేంద్రానికి సమీపంలోని వి.వెంకటాయపాలెంలో నిర్మించిన నూతన కలెక్టరేట్(ఐడీఓసీ)లో ప్రజా పాలన ప్రారంభమైంది. ఒకే భవనంలోకి 31 శాఖలు రావడంతో అటు ప్రజలు, ఇటు అధికారులకు పనులు సులువవుతున్నాయి. కాగా, కొత్త కలెక్టరేట్ ప్రారంభించి గురువారంతో ఏడాది పూర్తికానుంది. రఘునాథ పాలెం మండలం వి.వెంకటాయపాలెం సమీపాన 20.10 ఎకరాల భూమిని సేకరించి రూ.53.20 కోట్లతో నూతన కలెక్టరేట్ నిర్మించారు. ఇందులో భూసేకరణకు రూ.21.76 కోట్లు వెచ్చించారు. మొత్తం 1,59,307 చదరపు అడుగుల్లో కలెక్టరేట్ నిర్మాణం జరగగా.. గ్రౌండ్ ఫ్లోర్ 53,940 చదరపు అడుగుల్లో, మొదటి అంతస్తు 50,874 చదరపు అడుగుల్లో, రెండో అంతస్తులో 54,493 చదరపు అడుగుల్లో నిర్మాణాలు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీఆర్‌ఓ చాంబర్లే కాక సమావేశ హాల్, ఎన్‌ఏసీ, వీడియో కాన్ఫరెన్స్, కలెక్టరేట్ ఉద్యోగుల విభాగాలు ఉన్నాయి. ఇక మొదటి అంతస్తులో స్టేట్



చాంబర్(మంత్రులు, అధికారులు వచ్చినప్పుడు ఉపయోగపడేలా), వీసీ హాల్, ఇతర శాఖలకు సంబంధించిన కార్యాలయాలు, రెండో అంతస్తులో వీసీ హాల్, ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. పార్కింగ్ షెడ్ లేక తొలి రోజుల్లో ఉద్యోగులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే, రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కలెక్టర్ గౌతమ్ సోలార్ పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయించారు. పైన సోలార్ ప్యానళ్లతో షెడ్లు నిర్మిం చగా, కలెక్టరేట్‌కు సరిపడా విద్యుత్ ఉత్పత్తి కావడమే కాక ఉద్యోగుల వాహనాల పార్కింగ్ కష్టాలు తీరాయి.

## గుడిసెవాసులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి




కరీంనగర్: జగిత్యాలలో గుడిసెవాసులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని భేషరతుగా విడుదల చేయాలని సీపీఎం జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు జి.నాగయ్య, భూపాల్ డిమాండ్ చేశారు.

కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జగిత్యాలలో 6 నెలలుగా సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేదలు ప్రభుత్వ భూమి లో గుడిసెలు వేసుకొని, జీవిస్తున్నారని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న ఈ స్థలంలో పేదలు గుడిసెలు వేస్తే తప్పేంటని ప్రశ్నించారు. పేదలు, సీపీఎం నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి, జైల్లో వేయడాన్ని ఖం డిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. జగిత్యాల పోలీసులు అత్యు త్సాహంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ పేదలపై దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపించారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం సీపీఎం బృందం జైలు వద్దకు వెళ్లి, అరెస్టయిన నాయకులు తిరుపతి నాయక్, బాలకృష్ణ, సులోచన, రమేశ్, రజియా సుల్తానా తదితరులను పరామర్శిం చింది. రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట రెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ శివారులోని టీఆర్‌నగర్‌లో గుడిసెవాసులపై పోలీసులు దాడిని ఖండి స్తున్నామని సీపీఎం రాష్ట్ర నాయకుడు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. జగి త్యాలలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలకృష్ణతోపాటు 20 మంది సీపీఎం నాయకులను రిమాండ్ చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎంపీలు,లు ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేస్తుంటే చూసీచూడనట్లు వ్యవహస్తున్న అధికారులు పేదలపై తమ ప్రతాపం చూపిస్తున్నారని మండిపడ్డారు.

# చరిత్ర సృష్టించిన ముంబై ఇండియన్స్ స్టార్ బౌలర్




న్యూఢిల్లీ: ముంబై ఇండియన్స్ స్టార్ బౌలర్ షబ్నమ్ ఇస్మాయిల్ .. మహిళ క్రికెట్‌లో కొత్త చరిత్ర లిఖించింది. దక్షిణాఫ్రికాకు చెందిన ఆ బౌలర్.. అత్యంత వేగవంతమైన బంతిని వేసి రికార్డును నెలకొల్పింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇస్మాయిల్ ఆ ఘనత సాధించింది. ఇప్పటి వరకు మహిళల క్రికెట్‌లో అత్యంత స్పీడ్ బంతి గంటకు 130 కిలోమీటర్లు మాత్రమే. కానీ మంగళవారం నాటి మ్యాచ్‌లో ఇస్మాయిల్ 132.1 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసింది.

మహిళల క్రికెట్‌లో గంటకు 130 కిలోమీటర్ల వేగం దాటడం ఇదే మొదటి సారి. ఆ బంతి మాజీ ఆసీస్ కెప్టెన్ మెగ్ లానింగ్ ప్యాడ్స్‌ను గట్టిగా ఢీకొట్టింది. సౌతాఫ్రికాతో తరఫున ఇస్మాయిల్ 8 వరల్డ్‌కప్‌లు ఆడింది. ఇటీవలే ఆమె అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నది. ఓసారి విండీస్‌తో మ్యాచ్‌లో 128 కిలోమీటర్ల వేగంతో, ఆ తర్వాత 2022 వరల్డ్‌కప్‌లో 127 కిలోమీటర్ల వేగంతో ఓసారి బౌలింగ్ చేసింది. 34 ఏళ్ల ఇస్మాయిల్ 127 వన్డేలు, 113 టీ20లు ఆడింది. అంతర్జాతీయ క్రికెట్‌లో 16 ఏళ్ల పాటు ఆమె తన ట్యాలెంట్‌ను ప్రదర్శించింది.

మహిళల క్రికెట్‌లో ఫాస్టెస్ట్ బౌలర్‌గా కీర్తిగాంచిన ఇస్మాయిల్.. అంతర్జాతీయ క్రికెట్‌లో 317 వికెట్లు తీసుకున్నది. టెస్టుల్లో 3, వన్డేల్లో 191, టీ20ల్లో 123 వికెట్లు తీసుకున్నది.

# రంజీ ట్రోఫీ ఫైనల్‌లో విదర్భ.. టైటిల్ కోసం ముంబైతో తాడో పేడో..



నాగ్‌పూర్‌లో జరిగిన రంజీ ట్రోఫీ 2024 తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో విదర్భ జట్టు మధ్యప్రదేశ్‌పై విజయం సాధించింది. ఈ విజయంతో విదర్భ జట్టు ఫైనల్‌లోకి ప్రవేశించింది. అంతకుముందు ఈ మ్యాచ్‌లో విదర్భ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసింది. తదనుగుణంగా ఇన్నింగ్స్ ప్రారంభించిన అథర్వ తైడే 39 పరుగులు చేశాడు. మిడిలార్డర్‌లో కరుణ్ నాయర్ (63) అర్ధ సెంచరీతో చెలరేగాడు. అయితే మిగతా బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. ఫలితంగా విదర్భ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకు ఆలౌటైంది. దీని తర్వాత ఇన్నింగ్స్ ప్రారంభించిన మధ్యప్రదేశ్ తరపున ఓపెనర్ హిమాన్షు మంత్రి (126) భారీ సెంచరీతో చెలరేగాడు. దీంతో మధ్యప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 252 పరుగులు చేసి 82 పరుగుల ఆధిక్యం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో విదర్భ తరపున యశ్ రాథోడ్ 200 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్సర్లతో 141 పరుగులు చేశాడు. మరోవైపు అక్షయ్ వాడ్కర్ 77 పరుగులు చేశాడు. దీంతో విదర్భ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 402 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్‌లో 321 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మధ్యప్రదేశ్ జట్టు అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించింది. తొలి 20 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి 95 పరుగులు చేసింది. కానీ యశ్ దూబే (94), హర్ష్ గౌలి (67) వికెట్లు దక్కించుకోవడంతో మ్యాచ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్న విదర్భ బౌలర్లు వెనుదిరిగి వికెట్లు తీయగలిగారు. ఫలితంగా మధ్యప్రదేశ్ జట్టు 227 పరుగుల వద్ద 6 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో విదర్భ జట్టు అద్భుతమైన జట్టు ప్రదర్శన ఇచ్చింది. ఫలితంగా మధ్యప్రదేశ్ జట్టు 258 పరుగులకు ఆలౌటైంది. దీంతో విదర్భ జట్టు 62 పరుగుల తేడాతో విజయం సాధించి రంజీ ట్రోఫీ ఫైనల్ కు దూసుకెళ్లింది. ఆదివారం నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో ముంబైతో తలపడనుంది.

# గెలుపు వాకిట విదర్భ!

**– 321 ఛేదనలో మధ్యప్రదేశ్ 228/6**

**– రంజీ ట్రోఫీ సెమీఫైనల్**



నాగ్‌పూర్: విదర్భ, మధ్యప్రదేశ్ రంజీ ట్రోఫీ సెమీఫైనల్ రసవత్తరంగా సాగుతుంది. నాల్గో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ గెలుపు వాకిట నిలిచినా.. మధ్యప్రదేశ్ ఆశలు వదులుకోలేదు!. 321 పరుగుల ఛేదనలో మధ్యప్రదేశ్ 228/6తో పోరాడుతుంది. ఓపెనర్ యశ్ దూబె (94, 212 బంతుల్లో 10 ఫోర్లు), హర్ష్ గౌలి (67, 80 బంతుల్లో 11 ఫోర్లు) అర్ధ సెంచరీలతో మధ్యప్రదేశ్‌ను రేసులో నిలిపారు. హిమాన్షు మంత్రి (8), సాగర్ సోలంకి (12), శుభమ్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19) నిరాశపరిచారు.

నాల్గో రోజు ఆట చివర్లో యశ్ దూబె వికెట్‌తో విదర్భ విజయానికి చేరువైంది. సరాన్ష్ జైన్ (16 నాటౌట్), కుమార్ కార్తికేయ (0 నాటౌట్) అజేయంగా ఆడుతున్నారు. మధ్యప్రదేశ్ విజయానికి మరో 93 పరుగులు అవసరం కాగా, విదర్భ విజయానికి మరో 4 వికెట్ల దూరంలో నిలిచింది. అంతకుముందు యశ్ రాథోడ్ (141, 200 బంతుల్లో 18 ఫోర్లు, 2 సిక్స్‌లు), అక్షరు (77), ఆమన్ (59) రాణించటంతో విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. నేడు ఉదయం సెషన్లోనే ఫైనల్‌కు చేరే జట్టు ఎవరిదో తేలనుంది. వాంఖడెలో టైటిల్ పోరు : రంజీ ట్రోఫీ ఫైనల్‌కు ముంబయి వాంఖడె స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. తమిళనాడుపై ఇన్నింగ్స్ విజయంతో ముంబయి రికార్డు 48వ టైటిల్ పోరుకు చేరుకున్న సంగతి తెలిసిందే. రంజీ ట్రోఫీ లీగ్ దశలో ముంబయికి ఎక్కువ పాయింట్లు ఉన్నాయి. టోర్నమెంట్ నిబంధనల ప్రకారం ఫైనల్‌కు విదర్భ, మధ్యప్రదేశ్‌లలో ఎవరు చేరినా.. ఆతిథ్య హక్కులు మాత్రం ముంబయికే దక్కుతాయి. 'ముంబయి క్రికెట్‌కు అర్ధ శతాబ్ద కాలంగా వాంఖడే స్టేడియం కేంద్రంగా కొనసాగుతుంది. రంజీ ట్రోఫీ ప్రాముఖ్యత దృష్ట్యా టైటిల్ పోరు వాంఖడే నిర్వహించటం సముచితం' అని ముంబయి క్రికెట్ సంఘం కార్యదర్శి అజింక్య నాయక్ అన్నారు.

# వందో టెస్టుపై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు



హైదరాబాద్: టీమిండియా లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన వందో టెస్టుపై తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లండ్-భారత్ మధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా చివరిదైన ఐదో టెస్టు ధర్మశాల వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ అశ్విన్‌కి వందో టెస్టు. ఈ సందర్భంగా అతడు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రయాణం తనకు ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నాడు. గమ్యం కంటే ఎక్కువ అని అన్నాడు. "వందో టెస్టు నాకే కాదు.. మా కుటుంబానికీ ఎంతో ప్రత్యేకం. నా తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. క్రికెట్ నేను ఏం చేశానో నా తండ్రి ఇప్పటికీ 40మందికి సమాధానం చెప్పగలరు" అని చెప్పుకొచ్చాడు. అలాగే 100వ టెస్టు జరిగే ధర్మశాల వేదికపై కూడా స్పందించాడు. 21ఏళ్ల క్రితం ఈ వేదికపై అండర్-19 క్రికెట్ ఆడానని, చాలా చల్లగా ఉండే ప్రదేశమని తెలిపాడు. కుదురుకోవడానికి కొంత సమయం పడుతుందన్నాడు. ఇక 2011లో టెస్టు క్రికెట్‌లో అరంగేట్రం చేసిన అశ్విన్ 13ఏళ్ల కెరీర్ ఎన్నో ఘనతలు సాధించాడు. ఇటీవలే 500 వికెట్ల ఘనత కూడా అందుకున్నాడు. ఇప్పుడు 100వ టెస్టు ఆడుతున్న 14వ భారత ఆటగాడిగా నిలవనున్నాడు.

# రిషభ్ పంత్ అని ఓ కుర్రాడు ఉండేవాడు: రోహిత్ కౌంటర్ అదుర్స్

రాజ్‌కోట్ టెస్టులో యశస్వి జైస్వాల్ ఇన్నింగ్స్‌ను ఉద్దేశించి ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ చేసిన వ్యాఖ్యలకు టీమిండియా సారథి రోహిత్ శర్మ దిమ్మదిరిగేలా కౌంటర్ ఇచ్చాడు. రిషభ్ పంత్ పేరును ప్రస్తావిస్తూ.. ఇంగ్లిష్ జట్టుకు తమ స్థాయి ఏమిటో గుర్తుచేశాడు. కాగా ఓపెనర్‌గా భారత టెస్టు జట్టులో స్థానం సుస్థిరం చేసుకున్న యశస్వి జైస్వాల్.. ఇంగ్లండ్‌పై వరుస డబుల్ సెంచరీలు బాదిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై జరుగుతున్న తాజా సిరీస్‌లో.. 'బజ్‌బాల్'ను తలదన్నేలా ధనాధన్ ఇన్నింగ్స్ ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాజ్‌కోట్ వేదికగా యశస్వి జైస్వాల్ ఆడిన ఇన్నింగ్స్(151 బంతుల్లో 153 పరుగులు)ను ఉద్దేశించి ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ "ప్రత్యర్థి జట్టు కూడా దూకుడుగా ఆడుతోందంటే అందులో మాకూ కొంత క్రెడిట్ దక్కుతుంది. టెస్టు క్రికెట్‌లో మాలాగే వాళ్లూ ఆడుతున్నారు" అని పేర్కొన్నాడు. తాజాగా ఈ విషయం గురించి రోహిత్ శర్మకు ప్రశ్న ఎదురైంది. ధర్మశాల టెస్టుకు ముందు మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో డకెట్ వ్యాఖ్యలపై స్పందించాల్సిందిగా కోరగా.. "మా జట్టులో రిషభ్ పంత్ అని ఓ కుర్రాడు ఉండేవాడు. బహుశా బెన్ డకెట్ అతడి ఆట తీరును చూసి ఉండడు" అని రోహిత్ శర్మ డకెట్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు.

# ధర్మశాల టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టు ప్రకటన

## అరెరె ఆ ఆల్‌రౌండర్‌ను పక్కన పెట్టేశారేంటి?




ఇండియాతో ఆఖరి టెస్టుకు ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. 5 టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్ అయిన ధర్మశాల టెస్టు మార్చి 7న అంటే గురువారం నుంచి ప్రారంభం కానుంది.

సిరీస్‌లో చివరి టెస్టు కోసం ఇంగ్లండ్ తన ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు చేసింది. మార్క్ వుడ్ తిరిగి రావడంతో బౌలింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ తరఫున ఓలీ రాబిన్సన్ మంచి ప్రదర్శన చేశాడు. రాబిన్సన్ 9వ నంబర్‌లో బ్యాటింగ్‌తో 58 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పోప్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. లేకుంటే ఇంగ్లండ్ మరింత పెద్ద ఓటమిని చవిచూసే అవకాశం ఉంది. ఇప్పుడు ఆశ్యర్యకరంగా ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్ ధర్మశాల టెస్టు నుంచి ఓలీ రాబిన్సన్ ను తప్పించింది. ధర్మశాల టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టులో జరిగిన ఒక మార్పు ఏమిటంటే ఆలీ రాబిన్సన్ పక్కన పెట్టడం, అతని స్థానంలో మార్క్ వుడ్ తిరిగి జట్టులోకి రావడం. మార్క్ వుడ్ ఇప్పటివరకు 2 టెస్టులు ఆడాడు. మొత్తం 4 వికెట్లు పడగొట్టాడు. అయితే రాంచీ టెస్టులో రాబిన్సన్ బౌలింగ్ పరంగా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. దీంతో మళ్లీ మార్క్ వుడ్ పైనే నమ్మకముంచింది ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్.

పరువు కోసం ఇంగ్లండ్ ఆరాటం..

ధర్మశాలలో ఇంగ్లండ్ తొలిసారి టెస్టు మ్యాచ్ ఆడనుంది. అదే సమయంలో భారత్ ఇక్కడ రెండో టెస్టు మ్యాచ్ ఆడనుంది. అంతకుముందు 2017లో, అతను ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక ప్రస్తుత సిరీస్ విషయానికి వస్తే.. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో మాత్రమే ఇంగ్లండ్ విజయం సాధించగలిగింది. ఆ తర్వాత వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో భారత్ జయకేతనం ఎగరవేసింది. మరోవైపు కనీసం ధర్మశాలలోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలనుకుంటోంది ఇంగ్లండ్ టీమ్.

ధర్మశాల టెస్టు కోసం ఇంగ్లాండ్ ప్లేయింగ్ ఎలెవన్

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రౌలీ, బెన్ డకెట్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్.

# ఏడేళ్ల తర్వాత తొలి టెస్ట్.. టీమిండియాలో 8 మంది ప్లేయర్ల అరంగేట్రం




భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ మార్చి 7 నుంచి ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి భారత పర్యటనను విజయంతో ముగించాలని ఇంగ్లాండ్ ప్రయత్నిస్తుంటే..

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ మార్చి 7 నుంచి ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి భారత పర్యటనను విజయంతో ముగించాలని ఇంగ్లాండ్ ప్రయత్నిస్తుంటే.. 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్ట్ తప్పితే.. ఆ తర్వాత జరిగిన వరుస మూడు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా విజయఢంకా మోగించి.. సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక ఈ ఐదో మ్యాచ్ ధర్మశాలలో జరగనుండగా.. దాదాపుగా ఎనిమిది మంది టీమిండియా ప్లేయర్లు అరంగేట్రం చేయనున్నారు. అదేంటని ఆలోచిస్తున్నారా.? అయితే ఈ వార్తపై ఓ లుక్కేయండి మరి..

ధర్మశాలలో ఇప్పటివరకు ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ జరిగింది. 2017 మార్చిలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్ అది. దీని తర్వాత, దాదాపు ఏడేళ్లకు మళ్లీ ఇక్కడ మరో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈసారి టీమిండియా ఎలాగైనా విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. 2017లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత ప్లేయింగ్ ఎలెవన్ ఒకసారి పరిశీలిస్తే.. దాన్ని ఇప్పటితో పోల్చితే.. ధర్మశాలలో జరిగే మ్యాచ్‌తో టీమిండియా తరపున 8 మంది ఆటగాళ్లు అరంగేట్రం చేయనున్నారు. 2017లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆడిన ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే ఇప్పుడు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నారు. వారే రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్.

కానీ మిగతా ఎనిమిది మంది ఆటగాళ్లు ఇంతకుముందు ధర్మశాలలో ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు, ఇందులో రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా లాంటి పేర్లు ఉన్నాయి. యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్, రజత్ పటీదార్, ఆకాష్‌దీప్, ధృవ్ జురెల్ కూడా ఈ లిస్టులో ఉన్నారు.

అయితే చివరి మ్యాచ్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పులు ఉండే అవకాశం ఉంది. ఆకాష్‌దీప్ స్థానంలో మహ్మద్ సిరాజ్ తుది జట్టులోకి రావచ్చు. అలా అయినా టీమిండియా తరపున ఎనిమిది మంది ఆటగాళ్లు ధర్మశాల మ్యాచ్‌లో అరంగేట్రం చేయనున్నారు.

# ధర్మశాలలో స్పిన్ పిచ్?


**– ఇంగ్లాండ్, భారత్ క్రికెటర్ల ముమ్మర సాధన**

ధర్మశాల: భారత్, ఇంగ్లాండ్ ఐదో టెస్టుకు ధర్మశాలలో సైతం 'స్పిన్ పిచ్' సిద్ధమవుతోంది. 3-1తో సిరీస్ టీమ్ ఇండియా సొంతమైనా.. రోహిత్, ద్రవిడ్ ద్వయం ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం ఇచ్చే ఆలోచనలో లేరు. దీంతో ధర్మశాలలో ఊరట విజయంపై కన్నేసిన ఇంగ్లాండ్‌కు ఇది కాస్త మింగుడు పడని వార్తే. సహజంగా ధర్మశాల పిచ్ పేసర్లకు అనుకూలం. కానీ 2022లో ఇక్కడ పిచ్‌ను కొత్తగా తయారు చేశారు. అప్పట్నుంచి ఇక్కడ స్వల్ప స్కోర్లు నమోదవుతున్నాయి. ఈ సీజన్ రంజీ ట్రోఫీలో ఇక్కడ సగటు తొలి ఇన్నింగ్స్ స్కోరు 288 పరుగులు. వారం రోజులుగా ఇక్కడ వర్షం, మంచుతో పిచ్ రూపకల్పన సాధ్యపడలేదు. క్యూరేటర్, మైదాన సిబ్బంది ఇప్పుడిప్పుడే పూర్తి స్థాయిలో పిచ్‌పై పని చేస్తున్నారు. ఇక భారత్, ఇంగ్లాండ్ క్రికెటర్లు మంగళవారం ధర్మశాల స్టేడియంలో ముమ్మర సాధన చేశారు. ఇరు జట్ల నుంచి వందో టెస్టుకు సిద్ధమవుతున్న అశ్విన్, బెయిర్‌స్టోలు ప్రాక్టీస్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, రజత్ పాటిదార్, జశ్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, సర్ఫరాజ్ ఖాన్ సహా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ సెషన్లో పాల్గొన్నారు. ఇంగ్లాండ్ నుంచి ఒలీ పోప్, ఒలీ రాబిన్‌సన్, బెన్ స్టోక్స్, మార్క్‌వుడ్, జేమ్స్ అండర్సన్, జో రూట్ సాధన చేశారు.

ఛేదనకు చాన్స్?

భారత్, ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో ఛేదన అందని ద్రాక్షగా మిగిలింది. లక్ష్యాలను ఛేదించటంలో భారత్, ఇంగ్లాండ్ విఫలమయ్యాయి. స్పిన్ పిచ్‌లు, నాల్గో రోజు ఆటలో పిచ్ పగుళ్లతో పరుగుల వేట గగనమైంది. కానీ ధర్మశాల పిచ్ ఛేదనకు అనుకూలమని చెప్పవచ్చు!. పిచ్ స్వభావ రీత్యా స్పిన్నర్లకు అనుకూలించినా.. ఇక్కడ శీతల వాతావరణం పిచ్‌పై పగుళ్లను ఏర్పడకుండా చేస్తుంది. దీంతో బంతిపై మెరుపు పోగానే బ్యాటర్లకు, స్పిన్నర్లకు పిచ్ నుంచి సహకారం లభించనుంది. భారత స్పిన్నర్లు లైన్ అండ్ లెంగ్త్‌తో మాయ చేస్తుండగా, ఇంగ్లాండ్ స్పిన్నర్లు తికమక పడుతున్నారు. తొలి రోజు ఉదయం సెషన్లో పేసర్లకు స్వింగ్ లభించే అవకాశం ఉన్నప్పటికీ.. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం లేకపోలేదు!.

# ఆ రోజు పూజారాకు ఫోన్ చేసిన అశ్విన్ భార్య



చెన్నై: ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్‌లో టెస్టు మ్యాచ్ జరుగుతన్న సమయంలో.. స్పిన్నర్ రవిచంద్ర అశ్విన్ అకస్మాత్తుగా చెన్నైకు బయలుదేరిన విషయం తెలిసిందే. అయితే ఆ రోజు జరిగిన ఘటన గురించి అశ్విన్ భార్య ప్రీతి ఓ ఆసక్తికర పోస్టు చేసింది. ఆ రోజే టెస్టుల్లో 500వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్న అశ్విన్.. ఆట ముగియగానే సడెన్‌గా స్వంత ఇంటికి పయనం అయ్యాడు. తన తల్లి ఆరోగ్యం క్షీణించిందని తెలుసుకోవడంతో అతను ఫ్లయిట్ ఎక్కేశాడు. నిజానికి దీని గురించి అశ్విన్ ఎక్కువగా మాట్లాడలేదు. కానీ అతని భార్య ప్రీతి ఓ పత్రికకు రాసిన కాలమ్‌లో కొన్ని విషయాలు చెప్పింది. అందరం ఇంట్లో టీవీ చూస్తున్న సమయంలో అశ్విన్ తల్లి అకస్మాత్తుగా కుప్పకూలందని, ఆ సమయంలో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లామని ప్రీతి తెలిపింది. అయితే ఈ విషయాన్ని అశ్విన్‌కు చెప్పకుండా.. మరో క్రికెటర్ చతేశ్వర్ పుజారాకు ప్రీతి ఫోన్ చేసింది. స్పిన్నర్ అశ్విన్‌ను చెన్నైకు రప్పించేందుకు ఏ రూట్ బెటర్ అన్న విషయాన్ని తెలుసుకునేందుకు ఆమె పూజారాకు ఫోన్ చేసినట్లు తెలిసింది. రాజ్‌కోట్ టెస్టులో అశ్విన్ 500 వికెట్లు తీసుకోగానే తమకు కంగ్రాట్స్ మెసేజ్‌లు వెల్లువెత్తాయని, ఆ సమయంలో తమ అత్త గట్టిగా అరిచిందని, ఆమె కింద పడిపోయిందని తెలిపింది. కానీ ఆ సమయంలో అశ్విన్‌కు ఈ విషయాన్ని చెప్పలేదని, ఎందుకంటే చెన్నైకి, రాజ్‌కోట్‌కు మధ్య సరైన ఫ్లయిట్ కనెక్టివిటీ లేదని ప్రీతి పేర్కొన్నది. అందుకే పూజారాకు ఫోన్ చేశానని, అతని ఫ్యామిలీ చాలా హెల్ప్ చేసినట్లు ఆమె తెలిపింది. తమకు రూట్ క్లారిటీ వచ్చిన తర్వాత.. అప్పుడు తల్లి గురించి అశ్విన్‌కు చెప్పినట్లు ప్రీతి పేర్కొన్నది. స్కానింగ్ తీసిన తర్వాత అశ్విన్ ఉంటే బాగుంటుందని డాక్టర్లు చెప్పారని, ఈ విషయాన్ని ఫోన్ చేసి చెప్పగానే అతని నోట మాట రాలేదని, దాదాపు 25 నిమిషాల పాటు బ్రేక్ తీసుకున్నా మళ్లీ ఫోన్ చేశారని, అశ్విన్ ఇంటికి చేరుకోవడంలో రోహిత్, రాహుల్ ద్రావిడ్‌తో పాటు బీసీసీఐ వర్గాలు పోషించిన పాత్రకు ఆమె థ్యాంక్స్ తెలిపింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**